
# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 08, జూలై 2025 16 పేజీలు




5వ పేజీలో..

## మహిళలు ఆర్థిక స్వావలంభన దిశగా ఎదగాలి

**కలెక్టర్ ఎం హనుమంతరావు**

భువనగిరి ,జులై 7 ప్రభాతవార్త: ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో అధిక ప్రాధాన్యత ఇస్తుందని వాటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని



## కలెక్టరేట్‌లో రైతు.. ఆత్మహత్యాయత్నం

**పట్టా ఉన్నా... భూమి సొంతం కావడం లేదని ఒంటిపై పెట్రోల్ పోసుకున్న రైతు**

- అప్రమత్తమైన పోలీసులు
- ఊపిరి పీల్చుకున్న అధికారులు
- సమస్యను సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ
- ప్రజావాణి నుంచి తిరిగి వెళ్ళిన బాధిత రైతు
- యాదాద్రి జిల్లాలో కలకలం

భువనగిరి ,జులై 7 ప్రభాతవార్త : ఏళ్ల తరబండ నుంచి తన భూ సమస్యలను పరిష్కరించడం లేదంటూ ఓ రైతు ఏకంగా ప్రజావాణి కార్యక్రమంలో తన గోడును వెల్లబోసుకుంటూ ఏకంగా ఒంటిపై పెట్రోల్ పోసుకున్న సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో కల కల సృష్టించింది . వివరాల్లోకి వెళితే యాప్రాల్ గ్రామానికి చెందిన రైతు

## పాపం పండింది

**అవినీతి అధికారుల వలకు చిక్కిన పౌర సరఫరాల చేప..**

**బాధితుడి నుండి భారీగా సొమ్ము డిమాండ్....**

**డిటి జావెద్ ని అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు..**



మిర్యాలగూడ. జులై 7 ప్రభాతవార్త: ప్రభుత్వ అధికారులు పాదదర్శకంగా, నిజాయితీగా ప్రజలకు సేవ చేయాలని లక్ష్యాన్ని అవినీతి కంపులో మునిగిపోయారు.





## టెండర్ల ఖరారుకు ఏకరూప.. నిబంధనలు

- జిల్లా స్థాయిలో టెండర్ దారుల ఎంపిక
- ఏకరూప నిబంధనలు అమలుకు ఆదేశాలు

**సెంట్రలైజ్డ్ టెండర్ల ఖరారు రద్దు చేసిన ప్రభుత్వం**

**ఆగస్టు మొదటి వారంలోపు టెండర్ల ప్రక్రియ పూర్తికి చర్యలు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు, సంక్షేమ హాస్టల్లో ప్రవేశం కలిగిన విద్యార్థులకు, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుంది. నాణ్యమైన విద్యా బోధనతోపాటు సౌకర్యాలను కల్పించి విద్యలో రాణించే విధంగా వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. విద్యార్థులు అందవొచ్చిన అవకాశాలను వినియోగించుకొని మంచిగా చదువుకొని చదువులో రాణిస్తూ అనుకున్న లక్ష్యాలను సాధిస్తున్నారు. ఇందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలే ప్రధానమని చెప్పవచ్చు.







## లింగ నిర్ధారణ పరీక్షలతో.. అబార్షన్‌లు

- గాయత్రి ఆసుపత్రిలో ఎస్ఓటి బృందం దాడులు
- రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయిన నిర్వాహకులు

భువనగిరి రూరల్ ,జూలై 7 ప్రభాతవార్త

సభ్య సమాజం తలదించుకునేలా మానవత్వాన్ని మంట కలుపుతూ నిబంధనల విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసి ఇద్దరు మహిళలకు అబార్షన్ చేసిన సంఘటనలో ప్రైవేటు ఆస్పత్రి వైద్యుడు రెడ్ హ్యాండెడ్గా ఎస్ఓటి పోలీసులకు దొరికిపోయారు. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో కలకలం సృష్టించింది వివరాల్లోకి వెళితే జిల్లా కేంద్రంలో గాయత్రి ప్రైవేట్ ఆసుపత్రిలో ఆదివారం రాత్రి లింగ నిర్ధారణ పరీక్షలు చేసి ఇద్దరు మహిళలకు అబార్షన్ చేస్తున్నారన్న పక్కా సమాచారంతో ఎస్ఓటి పోలీసులు హాస్పిటల్ పై

## టెండర్ల ఖరారుకు ఏకరూప నిబంధనలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతి విద్యార్థికి రబ్బరు, పెన్సిల్, పుస్తకాలు, పెట్టెలు, యూనిఫామ్, ప్రభుత్వము నిర్ణయించిన మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్, భోజన సౌకర్యము కల్పించడంతోపాటు మంచి విద్యాబోధన అందిస్తూ విద్యార్థుల పురోభివృద్ధికి తద్వారా వారి లక్ష్ల సాధనకు ప్రభుత్వము తోడ్పడుతుంది. ఈ క్రమంలోనే విద్యార్థులకు మెనూ ప్రకారము భోజనం అందించేందుకు గాను ప్రతి సంవత్సరము టెండర్లను ఖరారు చేస్తారు. ఎవరికైతే టెండర్లు వస్తాయో వారు సరుకులు, కూరగాయలు, గుడ్లు, చికెన్, మటన్ తదితర సరుకులను ఆయా విద్యాసంస్థలకు సరఫరా చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే టెండర్లను పిలిచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెండర్ దారులను ఖరారు చేస్తారు. ఈ సంవత్సరము జిల్లా స్థాయిలోనే టెండర్లు ఖరారు చేసేలా ప్రభుత్వము నిర్ణయించింది. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలతో పాటు, బీసీ సంక్షేమ, ట్రైబల్, మైనార్టీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలను కూడా నిర్వహిస్తూ విద్యార్థులు ప్రభుత్వము నుంచి అందజేసే సౌకర్యాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారము పౌష్టిక ఆహారాన్ని అందజేస్తున్నారు. నిత్యము విద్యార్థులకు ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనము, సాయంత్రం స్నాక్స్, తిరిగి రాత్రి భోజనం అందజేయాలంటే కావలసిన సరుకులన్నీ సరఫరా చేయాలి. ఇందుకుగాను ఈసారి టెండర్లను జిల్లా స్థాయిలోనే ఖరారు చేసేలా ప్రభుత్వం నిర్ణయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సరుకుల కొనుగోలుకు సెంట్రలైజ్డ్ టెండర్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వము విరమించుకుంది. రాష్ట్రస్థాయి, జోనల్ స్థాయిలో టెండర్లను పిలిచి కాంట్రాక్టర్లను ఎంపిక చేసేందుకు రూపొందించిన టెండర్ విధానాన్ని రద్దు చేసిన ప్రభుత్వము ఇక జిల్లాస్థాయిలోనే టెండర్లను పిలిచి కాంట్రాక్టర్లను ఎంపిక చేయాలని నిర్ణయించింది. సరుకులు కొనుగోలు చేసేందుకు ఒకే నిబంధన పాటించాలని ప్రభుత్వము నిర్ణయించి ఇకమీదట ఏకరూప నిబంధనలు అమలు చేయాలని పేర్కొంటూ నిబంధనలను రూపొందించి ఆదేశాలు జారీ చేసింది. టెండర్ల ప్రక్రియను ఆగస్టు మొదటి వారంలోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాస్థాయిలో సరుకుల కొనుగోలుకు ప్రభుత్వము డి పి సి(జిల్లా పర్చేజ్ కమిటీ) లను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో 33 జిల్లాలు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు జిల్లాలు ఉన్నాయి. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలు ఉన్నాయి. జిల్లాల కలెక్టర్ల అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిటీలలో వైస్ చైర్మన్ గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, సభ్యులుగా జిల్లా విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, గురుకుల సొసైటీల జిల్లా కోఆర్డినేటర్లు, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి, డైరెక్టరేట్ ఆఫ్ మార్కెటింగ్ అండ్ ఇన్స్పెక్షన్స్ తో పాటు జిల్లా కలెక్టర్ నామినేట్ చేసిన అధికారి ఉంటారు. ఈ కమిటీల ద్వారానే సరుకులు కొనుగోలు ప్రక్రియకు సంబంధించి టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లను ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఖరారు అయిన వారే సరుకులను గురుకుల విద్యాసంస్థలకు, సంక్షేమ వసతి గృహాలకు, అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేయాల్సి ఉంటుంది. ఆగస్టు మొదటి వారంలోపు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ప్రస్తుతం గురుకులాలలో గత సంవత్సరము కాంట్రాక్టర్లుగా ఉన్నవారే సరుకులను ఈ సంవత్సరం కూడా సరఫరా చేస్తున్నారు. కొత్తవారిని ఎంపిక చేయలేదు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ విద్యాసంస్థలకు కోడిగుడ్లు సరఫరాకు సంబంధించి టెండర్ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. జిల్లా స్థాయిలోనే డిపిసిలు టెండర్లను వెంటనే ఆహ్వానించాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన పథకం కూడా అమలు చేస్తున్నారు. ఈ పథకానికి మినహా మిగిలిన కేటగిరీలన్నింటికీ ఒకే టెండర్ ఉండాలని ప్రభుత్వము ఆదేశించింది. సంక్షేమ గురుకుల పాఠశాలలతో పాటు సంక్షేమ వసతి గృహాలు కేజీబీవీలు మోడల్ స్కూల్స్ అంగన్వాడి కేంద్రాలకు తదితర ప్రభుత్వ విద్యా సంస్థలకు కోడిగుడ్లను జిల్లాస్థాయిలో ఒకే కాంట్రాక్టర్ సరఫరా చేయాల్సి ఉంటుంది. ఇందుకుగాను టెండర్లు ఖరారు చేసే ప్రక్రియ అమలులో భాగంగా కలెక్టర్లు కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నారు. రెండు మూడు రోజుల్లో టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతున్నారు.

గత సంవత్సరము ప్రభుత్వము మెనూ చార్జీలను పెంచిన సంగతి తెలిసిందే. ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము కాస్మోటిక్, మెనూ చార్జీలను పెంచిన సంగతి తెలిసిందే. ప్రస్తుతము నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారు.

నాణ్యమైన సరుకులు, కోడిగుడ్లు, కూరగాయలు తదితర మెటీరియల్ అందించేందుకు ప్రభుత్వము చర్యలు చేపట్టింది. పాఠశాలలకు సరుకులు, గుడ్లు, కూరగాయలు తీసుకురాగానే ముందుగా వార్డెన్స్, కేర్ టేకర్స్ నాణ్యత ప్రమాణాలను పరిశీలిస్తారు.

తూకం వేసుకుంటారు. ప్రతిరోజు రికార్డులలో నమోదు చేసుకుంటారు. విద్యార్థుల హాజరు శాతానికి అనుగుణంగా ఆహారాన్ని తయారుచేసి అందిస్తారు. పౌష్టిక ఆహారము అందిస్తారు.

లేని పక్షంలో సమస్యలు ఉత్పన్నమవుతాయి. జిల్లాస్థాయిలో కలెక్టర్ నుండి మండల స్థాయి అధికారుల వరకు పాఠశాలలను తనిఖీ చేస్తూ మెనూ సక్రమ అమలుపై ఆరా తీస్తున్నారు. తగిన సూచనలు సలహాలు అందజేస్తున్నారు. పరిశుభ్రతతో పాటు మెనూ సక్రమంగా అమలు చేయాలని కలెక్టర్లు, అధికారులు ఆదేశిస్తున్నారు. ఈ క్రమంలోనే పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, అంగన్వాడి నిర్వాహకులు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు తగిన జాగ్రత్తలు తీసుకొని ఎలాంటి ఆరోపణలు రాకుండా విమర్శల పాలు కాకుండా చూసుకుంటున్నారు.



## పాపం పండింది

(మొదటి పేజీ తరువాయి..)

దీనికి మరో ఉదాహరణే మిర్యాలగూడ సివిల్ సప్లై నాయబ్ తాసిల్దార్గా డిప్యూటేషన్ పై పని చేస్తున్న షేక్ జావిద్ అవినీతి పరాకాష్టకు చేరుకుంది. వివరాల్లోకి వెళ్తే మిర్యాలగూడ పౌరసరఫరాల శాఖ నాయబ్ తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న ఆ యన సివిల్ సప్లై బియ్యం అక్రమంగా తరలిస్తున్న సీజ్ చేసిన మూడు వాహనాలను విడిపించేందుకు, జాయింట్ కలెక్టర్ కోర్టు కు జిల్లా పౌరసరఫరాధికారిలకు నివేదిక సమర్పించేందుకు లక్ష రూపాయలు డిమాండ్ చేయగా 70 వేల రూపాయలకు బేరం కుదిరించుకున్నట్లు సమాచారం. రూపాయలకు బేరం కుదరడంతో నల్గొండ అవినీతి అధికారులను ఆశ్రయించిన సదరు బాధితులు అతనికి డబ్బులు నేరుగా డబ్బులు ఇవ్వడంతో వల పన్నిన అవినీతి శాఖ అధికారులు అతడిని పట్టుకొని హైదరాబాదులోని నాంపల్లి ఏసీబీ కోర్టుకు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. అవినీతి శాఖ అధికారులకు చిక్కి కోర్టులో హాజరు పరిచిన జావేద్ను జిల్లా పాలనాధికారి సస్పెండ్ చేసినట్లు సమాచారం. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది లంచం అడిగి తమకు సమాచారం ఇవ్వాలని ఏ సిబి అధికారులు తెలిపారు.

## కలెక్టరేట్లో రైతు ఆత్మహత్యాయత్నం

(మొదటి పేజీ తరువాయి..)

తడకలపల్లి ఆజిరెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 345లో మూడు గుంటలు, సర్వేనెంబర్ 346లో ఎకరం 32 గుంటల భూమిని దీమల లింగం అనే వ్యక్తి నుంచి ఖరీదు చేసుకొని మే 9 ,2005న డాక్యుమెంట్ నెంబర్ 2226/2005 ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని బొమ్మలరామారం తాసిల్దార్ కార్యాలయంలో అమెండ్మెంట్ నెంబర్ 47/200708 ద్వారా పట్టా మార్పిడి చేసుకున్నారు .అందుకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలను సైతం పొందారు. తాను 2011వరకు పహాని రికార్డుల్లో సైతం నా పేర రెవెన్యూ అధికారులు నా యొక్క భూముల వివరాలను పొందుపరిచారు. అప్పటినుంచి ఆన్ లైన్ రికార్డుల్లో నా పేరు రావడం లేదంటూ ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని, ఇదే విషయంపై జిల్లా అధికారుల ఫిర్యాదు చేసుసుకున్న నా సమస్య పరిష్కారం నోచుకోవడం లేదంటూ తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్ మూత తీసి సోమవారం కలెక్టరేట్ మందిరములో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల సమక్షంలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని గోడు వెళ్లబోసుకునే ప్రయత్నం చేస్తుండడంతో అప్రమత్తమైన పోలీసులు పెట్రోల్ బాటిల్ లాక్కోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు .సమస్య జటిలంగా ఎందుకు మారిందో పూర్తి నివేదిక రూపకంగా తక్షణమే సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు బొమ్మలరామారం తాసిల్దార్ ను ఆదేశించారు. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇవ్వడంతో రైతు ఆగి రెడ్డి ప్రజావాణి కార్యక్రమం నుంచి తిరిగి వెళ్ళిపోయారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం మాదిగలకు గొప్ప పండుగ రోజు : బోయ లింగస్వామి

చౌటుప్పల్, జూలై 7 ప్రభాతవార్త



ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం అంటే మాదిగలకు గొప్ప పండుగ రోజు అని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి అన్నారు. ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను సోమవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రావణ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. మందకృష్ణ మాదిగ జన్మదిన కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31 సం.రాలుగా మందకృష్ణ మాదిగ సామాజిక న్యాయం కోసం అనునిత్యం మాదిగలను సంఘటితం చేస్తూ ఉద్యమాలను నిర్వహించి నేడు చట్ట భద్రత కల్పించారన్నారు. మందకృష్ణ మాదిగ జాతిలో పుట్టడం మన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోయ రామచంద్రం, బోయ దేవేందర్, అల్లాపిపేట కృష్ణయ్య, ఊదరి నర్సింహా, ఊదరి వెంకటేష్ మహాజన్, అర్జున్, లింగస్వామి, బోయ రాము, ఊదరి శ్యామ్సుందర్, ఆరట్ల లింగస్వామి, బోయ వెంకట్, ఎర్ర గౌతమ్, కొయ్యలగూడెం వెంకటేశం, ఎర్ర శంకర్, బోయ కుమార్ తదితరులున్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలతో అబార్షన్లు

(మొదటి పేజీ తరువాయి..)

దాడి చేశారు. ఈ సందర్భంగా అబార్షన్ చేయించుకున్న మహిళల నుంచి తీసివేసిన పిండాలను ఎస్వోటీ పోలీసులు స్వాధీనం చేసుకుని డిఎన్ఏ పరీక్షల నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు గర్భవతులపై లింగ నిర్ధారణ చేసిన ఎస్ ఎల్ ఎన్ ఎస్ ల్యాబ్ టెక్నీషియన్ దంతూరి పాండు తో పాటు అబార్షన్ చేసిన డాక్టర్ శివకుమార్ లను పోలీసులు అదుపులోకి తీసుకొని పట్టణ సీఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు



విచారిస్తున్నారు. ప్రాథమిక విచారణలో లింగ నిర్ధారణ చేసి అబార్షన్ జరిపినట్లు స్పష్టం చేశారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన గర్భిణి స్త్రీ తో పాటు, వీరవెల్లి గ్రామానికి చెందిన మరో మహిళకు అబార్షన్ చేసినట్లు పోలీసులు, వైద్యాధికారులు గుర్తించారు. ఘటనపై డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద హుటాహుటిన హాస్పిటల్కు చేరుకొని విచారణ చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెడికల్ నిబంధనల ప్రకారం ఎలాంటి నోటిఫైడ్ సర్టిఫికెట్లు లేకుండా హాస్పిటల్ నడుపుతూ, నిబంధనలకు విరుద్ధంగా గర్భస్రావం చేసినందుకు హాస్పిటల్ను సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ, అబార్షన్లు నిర్వహిస్తే పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## ఆధార్ కేంద్రం లో చోరీ

మిర్యాలగూడ, జులై 7 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న మీసేవ ఆధార్ నమోదు కేంద్రంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు తాళాలు పగలగొట్టి విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు ఎత్తుకెళ్లినట్లు నిర్వాహకుడు రమావత్ రాజా తెలిపారు.ఆదివారం సెలవు దినం కావడం తో యధావిధిగా తాళాలు వేసి ఇంటికి వెళ్ళిన రాజు సోమవారం ఉదయాన్నే మీసేవ కేంద్రానికి వచ్చి చూడగా తలుపులు పగలగొట్టి ఉండటంతో లోనికి వెళ్లి చూడగా 2 లాప్టాప్ లు, డెస్క్ హెడ్ కంప్యూటర్లు, ప్రింటర్లు, సెల్ ఫోన్, 30 వేల నగదు దుండగులు అపహరించకపోయినట్లు తెలిపారు. ఈ చోరీపై వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బిక్షం తెలిపారు. నల్గొండ నుంచి క్లూస్ టీమ్ ను రప్పించి ప్రాథమిక ఆధారాలు సేకరించినట్లు తెలిపారు. కాగా గత కొంతకాలంగా మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందని, సరైన రక్షణ లేకపోవడంతో పట్టణం నడిబొడ్డున, రూరల్ పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలోనే ఉన్న మీసేవ కేంద్రంలో దొంగలు పడటం నిఘా వైఫల్యానికి నిదర్శనమని పట్టణ ప్రజలు చర్చించుకుంటు న్నారు.

## భక్తి శ్రద్ధలతో శాకాంబరి ఉత్సవాలు

నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 7



పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆషాఢమాసం శాకాంభరి ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సోమవారం సందర్భంగా ఆలయంలో కొలువై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామికి పంచామృత అభిషేకములు, ప్రత్యేక అలంకరణల అనంతరం స్వామి వారి భక్తులకు దర్శనమిచ్చి కరుణించారు. అనంతరం శాకాంబరి ఉత్స వాలలో భాగంగా 3వ రోజు అమ్మవారిని ప్రత్యేకంగా పూజించిన మహిళలు అందరు కుంకుమ పూజలో పాల్గొని భక్తిభావాన్ని చాటుకున్నారు. తమ భజనలు, గానామృతంతో స్వామి అమ్మవార్లను కొలుచున్నారు. ఆలయ ప్రధానార్చకులు నిడిగొండ భగవాన్ శర్మ కళ్యాణిల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ దంపతులు పుల్లెంల శ్రీనివాసగౌడ్ మంగమ్మ, ధర్మకర్తలు జెరిపోతుల పద్మ, కర్నాటి రమాదేవి, తెల్సూరి సత్తమ్మ, వడ్డెగోని నాగమణి ,యాదా వెంకన్న సునీత ,దూది మెట్ల స్రవంతి, పద్మ, కడారి జయసుధ ,రాజపాక సుజాత ,మేడబోయిన మంగ, వేముల లక్ష్మీ తదితర భక్తులు పాల్గొన్నారు.

## విద్యావనరులు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత

నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 7



ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు అవసరమైన వనరులు అందించడం సమాజం లోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు. చౌడంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సమకూర్చిన రాత పుస్తకాలను ఆయన సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ చదువు అనేది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన ఆయుధం అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం నింపుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ విద్యను బలోపేతం చేయడంలో ప్రజల సహకారం తప్పనిసరిగా ఉండాలని అని పేర్కొన్నారు. ప్రజా విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందడుగు వెయ్యాలన్నారు. ఈ కార్యక్ర మంలో,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలుగుబెల్లి శ్రీలత రెడ్డి,గడగోజు ఎల్లా చారి,చెరుకుపల్లి రవి,కళ్ళేపల్లి గోపాల్,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ఐసెట్‌లో 90 శాతం ఉత్తీర్ణత

నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 7

ఎంబిఏ ఎంసిఏ కోర్సులలో ప్రవేశం పొందడానికి జూన్ 8,9 తేదీలలో




మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన టిజిఐసెట్ -2025 అర్హత పరీక్ష ఫలితాలలో 90 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు.సోమవారం ఐసెట్-2025 ఫలితాలను టిజి ఐసెట్ 2025 కన్వీనర్ అలువాల రవితో కలిసి విశ్వవిద్యాలయ కార్యాలయంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ పరీక్షలకు ఏర్పాట్లు చేసి విజయవంతంగా నిర్వహించిందని, పూర్తి పారదర్వకతతో పరీక్షలను నిర్వహించామని అన్నారు.పరీక్షలకు మొత్తం 71746 మంది దరఖాస్తు చేసుకోగా 64938 మంది విద్యార్థులు హాజరయ్యారని వీరిలో 58985(90.83 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.కాగా ఫలితాలలో మహిళలదే పైచేయిగా నిలిచిందని తెలిపారు.90.95 శాతం మంది మహిళలు, 90.7 పురుషులు, ఒక ట్రాన్స్ జెండర్ ఉత్తీర్ణత సాధించారన్నారు.కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను పరిశీలించిన నాయకులు

నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 7



నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలోని 12 వార్డులో గత ప్రభుత్వం సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి వదిలిపెట్టగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులను పున: ప్రారంభించడం జరిగింది. వార్డు సభ్యులు,ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొని దగ్గరుండి పనులు చేయించారు మాజీ ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రేడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షులు జెర్రిపోతుల భారత్ గౌడ్,పార్టీ సీనియర్ నాయకులు యానాల రామ్ రేడ్డి, వేముల సత్తయ్య గౌడ్,మాజీ వార్డ్ సభ్యులు మట్టిపల్లి శ్రీను,సూరబోయిన ప్రసాద్ మధుసూదన్ రేడ్డి, నర్సింహా, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన చిరుమర్తి

నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 7



ఇటీవలి ఆకస్మికంగా మృతి చెందిన మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన కట్టంగూరు వాసుదేవ్ గౌడ్ మృతి పట్ల సంతాపం తెలిపారు మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. సోమవారం వారి నివాసానికి వెళ్ళి వాసుదేవ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.

## పాఠశాలలో డిక్షనరీల పంపిణీ

నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 7



విద్యార్థులకు అవసరమైన వనరులను అందించడంలో తన వంతు సహకారాన్ని అందిస్తున్నారు మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామ ప్రజలు. సోమవారం గ్రామానికి చెందిన తండ యాదయ్య వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్ధం యాదయ్య కుమారుడు తండ సైదులు ఏపీ లింగోటం జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీలు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్ధుల అవసరాలు తీరడానికి తన వంతు సహకారం ఎల్లవేళలా అందజేస్తానని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ గ్రామంలోని పాఠశాలల అభివద్ధికి ముందుకు రావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పశుపతి (మాజీ చెర్వుగట్టు ధర్మకర్త ),పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ,విద్యార్థుల పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ద్విచక్ర వాహనం. డీ: యువకుడి మృతి.

త్రిపురారం.ప్రభాతవార్త:

ట్రాక్టర్, మోటార్ సైకిల్ ను ఢీ కొట్టిన ఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాగడప గ్రామ శివారులో రాగడప నుండి అడవిదేవులపల్లి వైపు తమ ద్విచక్ర వాహనం పై వెళుతున్న దామరచర్ల మండలం తిమ్మాపురం గ్రామ శివారులోని తూర్పు తండాకు చెందిన దీ రావత్ నర్సింహ( 30 సం)ను ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ డీ కొట్టడంతో అతను తీవ్ర గాయాల పాలై అక్కడకక్కడే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మృతుడు తిమ్మాపురం పిల్లవాగు మైసమ్మ దేవుడి పూజారిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కైగూరి నరేష్ తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## చెరువులో పడి వ్యక్తి మృతి

నేరేడుచర్ల జూలై 7 ప్రభాతవార్త



చేపల పట్టడం కోసం వెళ్లి కాలు జారీ చెరువులో పడి వ్యక్తి మృతి చెందిసంఘటన నేరేడుచర్ల మండలం దాచారం గ్రామంలో ఆదివారం రాత్రి జరిగింది, ఎస్ఐ రవిందర్ తెలిపిన వివరాల ప్రకారం పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన పర్స నబోయిన సైదులు (47) ఈనెల 6న రాత్రి సమయంలో నేరేడుచర్ల మండలంలోని దాచారం గ్రామ శివారులోని అతని పొలం వద్ద నారుమడి చూసేందుకు వచ్చాడు. ఆ సమయంలో సమీపంలోని ఎర్రగుంట చెరువులో చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు కాళ్లకు వల చుట్టుకొని నీటి మునిగి మృతి చెందాడు. అతని కుమారుడు పర్స నబోయిన రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని ధర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## అల్ప్రోజోలం టాబ్లెట్ల పట్టివేత....



.. కోదాడ, జులై 7, ప్రభాతవార్త:

ఎలాంటి బిల్లులు లేకుండా, ప్రీస్క్రిప్షన్లు లేకుండా అల్ప్రోజోలం మత్తు మాత్రలను విక్రయిస్తున్న దుకాణదారున్ని పట్టుకున్న సంఘటన నడిగూడెం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. సోమవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నడిగూడెం మండల కేంద్రానికి చెందిన మెడికల్ షాప్ యజమాని నకరికంటి బిక్షమయ్య ఎలాంటి బిల్లులు లేకుండా మత్తు మాత్రలను విక్రయిస్తున్నట్లు తెలిపారు. సోమవారం మత్తు మాత్రలను కొనుగోలు చేసేందుకు ఖమ్మం నుంచి ఎండి షాబాద్ ఖాన్ ,దుకాణదారున్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, నడిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్ లను అభినందించారు.

## ఘనంగా ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 7

మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ప్రధాన గేట్ వద్ద మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఎంఆర్పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్స వం మరియు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలు విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు మాచర్ల సుధీర్ ఎంఆర్పిఎస్ జెండాని యూనివర్సిటీ ప్రధాన గేటు వద్ద ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ తెలంగాణలో దళితుల హక్కుల కోసం పోరాడిన అగ్రగామి నేత అని, రాబోయే తరాల కోసం స్ఫూర్తిదాయకంగా నిలిచిన మహానేత అని కొనియాడారు.ఆయన జన్మదినాన్ని మరియు ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్స వాన్ని ఒజరుపుకోవడంకే వేదికపై జరుపుకోవడం గర్వకారణం అని అన్నారు.విశ్వవిద్యాలయాల్లో దళిత విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వమే ముందుకు వచ్చి పరిష్కారం చూపాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**నడిగూడెం, జూలై 7, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారము ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవాన్ని కూడా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి, ఎం ఈ ఎఫ్ నాయకులు జండాలను ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటాలు సాధించిన విజయాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు.



మాదిగల సమస్యలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఎన్నో పోరాటాలు చేపట్టి విజయం సాధించింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, ఆయా సంఘాల నాయకులు పాతకోట్ల ప్రకాష్, పందిటి నవీన్ కుమార్, మిట్టగనపుల మోష, నూక పొంగు గురవయ్య, ఎలమర్తి రాము, దున్న శ్రీను, నాగవరపు రాము, నాగరాజు, దున్న రాజు, ఏం గోపి, అభిమన్యు, సాయిబాబా, వంశీ, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దున్న రాజును ఘనంగా సన్మానించారు. ఐక్యంగా సమస్యల సాధనకు పోరాటం సాగించాలన్నారు.

## కార్మికుల సమస్యలపై రాజీలేని పోరు

**నడిగూడెం, జూలై 7, ప్రభాతవార్త:**



గీత కార్మికుల సమస్యలపై నిరంతరము పనిచేసిన కుక్కడపు పున్నయ్య మృతి ,గీత కార్మికులకు తీరని లోటు అని గీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మృతుడు పున్నయ్య పెద్ద కర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి ఎనలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో కుమారులు వీరభద్రం, పరుశురాం ,వెంకటేష్ , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరు వెంకట్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ లు వీరాంజనేయులు, గురవయ్య, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అలవాల రామారావు, సింగిల్ విండో డైరెక్టర్ తిప్పిరెడ్డి చిన్నకోటిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రనబోతురామ్ రెడ్డి, గీత కార్మిక సంఘం నాయకులు ఏలేశ్వరావు ,బోలికొండ శ్రీను , మాజీ డైరెక్టర్ మారిశెట్టి నరసింహారావు, ఈద శ్రీనివాస్ రెడ్డి, వెంకటరెడ్డి ,వెంకటప్ప రెడ్డి, ఏనుగుల శేషయ్య, రామారావు, తదితరులు సంతాపం తెలిపి నివాళులర్పించారు.

## మొహరం సందర్భంగా అన్నదానం

**నడిగూడెం, జూలై 7, ప్రభాతవార్త,**



:అన్ని కులాలు, మతాల వారు భిన్నత్వంలో ఏకత్వంగా కలిసి ఉండేదే భారతదేశమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్ అన్నారు. సోమవారం ముస్లింల మొహరం పండుగ సందర్భంగా పాత మసీద్ యూత్ నిర్వహించిన అన్నదానం కార్యక్రమం నిర్వహించారు . అన్ని కులాలు అన్ని మతాలవారు కలిసిమెలిసి సోదర భావంతో పండగలు నిర్వహించుకోవడం మంచి పరిణామన్నారు .అందరూ కలిసి ఉంటేనే గ్రామాలు అని కులాల మతాల వారిని గౌరవించుకుంటే దేశం అభివృద్ధి చెందుతుందని చైర్ పర్సన్ తెలిపారు .ఎంతోమంది త్యాగమూర్తులు బావి తరాల కోసం వారి జీవితాలను త్యాగాలు చేశారని వారి త్యాగాలను వృధా చేయవద్దని ఆమె కోరారు. గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు .కార్యక్రమంలో వల్లపు శ్రీను గోపి రఫీ జావిద్ ఆసిఫ్ జానీ ముస్తకిం మైను సుభాని నజీర్ కరీం రంగయ్య మేకల వీరబాబు రాజు నవీన్ కుమార్ ఉదయ్ భాస్కర్ వీరేశం వేంకన్న మహేష్ ముస్లిం సోదరులు సోదరీమణులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహరం పండుగ

**నడిగూడెం, జూలై 7, ప్రభాతవార్త:**



నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో మొహరం పండగ ఘనంగా భక్తిశ్రద్ధలతో కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పండగలో పాల్గొన్నా రు. స్థానిక పీర్ల చావడి వద్ద పీర్లను ఊరేగింపు నిర్వహించారు.కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ పీర్ల పండుగ అని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీ శంకర్ తెలిపారు. సోమవారం ఆయన తన జన్మ స్థలమైన నడిగూడెంలో పెద్ద పీరు కి పూజలు చేసి మొహర్రం ఉత్సవంలో పాల్గొన్నారు. తెలంగాణ గంగా జమున తెహజీబ్ సంస్కృతికి పీర్ల పండుగ నిదర్శనం అన్నారు. ఆయన తన చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ,గత 30 ఏళ్ల క్రితం నడిగూడెంలో పీర్ల పండుగ ఎంతో ఘనంగా జరిగేదని ప్రజలందరూ కలిసి జరుపుకునే ఉత్సవం అని తెలిపారు. గ్రామ వీధుల గుండా పీర్లను ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ముజావర్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ల సమ్మెను విజయవంతం చేయండి



**కోదాడ, జులై 7, ప్రభాతవార్త :**

జులై 14 నుంచి చేపట్టే ఆర్టిజన్ల సమ్మెను విజయవంతం చేయాలని టీవీ ఏసి జేఏసీ జిల్లా కన్వీనర్ కొండ నకులుడు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిరవధిక సమ్మె గోడ పత్రికను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. యూనియన్ల కు సంబంధం లేకుండా ప్రతి ఒక్క ఆర్టిజన్ కార్మికుడు యూనియన్ల కు అతీతంగా జూలై 14 వ తేదీ నుంచి సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అలాగే ఒకే సంస్థలో రెండు రూల్స్ తీసుకురావడం అన్యాయమని విమర్శించారు. స్టాండింగ్ ఆర్డర్స్ ను రద్దుచేసి ఏపీ ఎస్ ఈబీ రూల్స్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కన్వర్షన్ అనేది ఉద్యోగ భద్రత, ఆత్మ గౌరవనికి సంబంధించిన అత్యంత కీలకమైన డిమాండ్ అని పేర్కొంటూ జూలై 14 తేదీ నుండి విధులను బహిష్కరించి ముక్తకంఠంతో సమ్మెలో పాల్గొంటామని హెచ్చరించారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్టిజన్ అనే ఒక ముద్దు పేరు పెట్టి కార్మికులను నట్టేట ముంచారని వాపోయారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేస్తానని పాదయాత్ర సమయంలో హామీ ఇచ్చారని ఇంతవరకు అతిగతి లేదని విమర్శించారు. ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేసి మా ఇంటిలో దీపం వెలిగిస్తారని , లేనిపక్షంలో నిరవధిక సమ్మె ఎంత వరకైనా సిద్ధమే అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో హుజూర్నగర్ డివిజన్ కన్వీనర్ పబ్బు మల్లయ్య, వైస్ చైర్మన్ విడతల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు సిహెచ్ రామచంద్రు, మునగాల సెక్షన్ లీడర్ బత్తిని రామారావు, నడిగూడెం సెక్షన్ లీడర్ సాయి చందు, సైదిరెడ్డి, లక్ష్మీ ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు



**మునగాల జులై 7 ప్రభాతవార్త**

మండలకేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 1994 సంవత్సరంలో జూలై 7వ తారీఖున పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాదిగల జాతి ఐక్యత కోసం మాదిగలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవడానికి మాదిగ జాతి తరతరాలుగా చేస్తూ వస్తున్న బానిస గిరి నుండి విముక్తి పొందడానికీ ఎమ్మార్పీఎస్ అనే మహా ఉద్యమాన్ని స్థాపించి నేటికీ 30 సంవత్సరాలు పూర్తయ్యాయన్నారు. మాదిగల ఎమ్మార్పీఎస్ జెండా ను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడవాలన్నారు. హక్కుల సాధనకు గొప్పగా కృషిచేసిన వ్యక్తి మందకృష్ణ మాదిగ అన్నారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్!! ఎం. ఎస్.పి.జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ,ఎంఎస్పి ఎం.ఎస్.పి.మండలఅధ్యక్షులు లంజపల్లి శ్రీను,మాజీ మండల అధ్యక్షులు లంజపల్లి పెద్ద శ్రీను మాదిగ,ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు లంజపల్లి రవి, ఉపాధ్యక్షుడు నరేందర్, లంజపల్లి ధనమూర్తి,తదితరులు పాల్గొన్నారు.




## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



**నడిగూడెం, జూలై 7, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను కోదాడ డిప్యూటీ డిఎంహెచ్ఓ జయ మనోహరి సందర్శించారు. హాస్టల్ గదులలో దోమల నివారణకు స్ప్రే చేస్తున్న ఆల్ఫా సైపర్ మేత్రిన్ విధానాన్ని పరిశీలించారు. అదే విధంగా వంటశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు రాకుండా ఉంటాయాన్నారు. ముఖ్యంగా ఎక్కడ కూడా నీరు నిలవకుండా చూసుకోవాలని, అందువల్ల దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించవచ్చు అని అన్నారు. ప్రతి మంగళ శుక్రవారాల్లో డ్రైడే ను విధిగా నిర్వహించాలని, ఒక వారం రోజుల్లో వారి పరిధిలోని ఇండ్లన్నీ డ్రైడే చేయడం అయిపోవాలని, ఎనిమిదో రోజు మళ్లీ మొదటి ఇంటి నుండి డ్రై డే ను మొదలు పెట్టాలని అన్నారు. జూలై మాసం డెంగ్యూ నివారణ మాసం సందర్భంగా, డ్రైడేలో ప్రజలందరికీ అవగాహన కల్పించాలని ఆదేశించారు. నీటి నిలువ ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ అమర్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఏఎన్ఎంలు సుజాత రాధ, ఆశాలు లక్షి ్మ సైదమ్మ, మండల పరిషత్ అభివృద్ధి ఆఫీసర్ హరిసింగ్, సీనియర్ వైస్ ప్రిన్సిపల్ హైమావతి, గ్రామ కార్యదర్శి ఉమారాణి, గ్రామ సిబ్బంది వెంకన్నలు, గురుకుల పాఠశాల స్టాఫ్ నర్స్ నాగలక్షి ్మ, శైలజ , శిరీష తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ ట్రాఫికింగ్ పై అవగాహన



**నడిగూడెం, జూలై 7, ప్రభాత వార్త:**

స్థానిక కొల్లు లక్షీ ్మ నరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ అధ్యక్షతన మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ ఆదేశానుసారం విద్యార్థిని విద్యార్థులకు హ్యూమన్ ట్రాఫికింగ్ పై హైదరాబాద్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం లోఇటీవల శిక్షణ పొందిన స్థానిక కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కొల్లు శ్రీనివాస్ చేత ప్రొజెక్టర్ సహాయంతో హ్యూమన్ ట్రాఫికింగ్ లో ముఖ్యంగా లేబర్ ట్రాఫికింగ్, హ్యూమన్ ఆర్గాన్స్ ట్రాఫికింగ్ , సెక్సువల్ ట్రాఫికింగ్ తదితర విషయాలను వాటి పర్యావసనాలు అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలు,సలహాలను విద్యార్థులకు సవివరంగా వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్లు డాక్టర్ జాన్ పాషా, కర్నాటి శ్రీధర్ మరియు అధ్యాపకులుకృష్ణ, మహేష్,ఈశ్వర్, వేంకటేశ్వర రావు,ఉపేందర్, నగేష్,మదార్, శ్రీనివాసరావు,ధనుంజయ,తేజ శ్రీ, మని,హేమ,శైలజ అధ్యాపకేతర సిబ్బందిసుజాత,వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం



వలిగొండ జులై 7 ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయాంలోనే జరుగుతుందని, గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాత్రమే అభివృద్ధి జరిగింది తిరిగి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరుగుతుందని, గడిచిన పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి అటు ఉంచితే అన్ని అప్పులే మిగిల్చారని అన్నారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాలలో ఐదు కోట్ల నలభై మూడు లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే కుంబం కు మహిళలు ఘన స్వాగతం పలికారు. మండలంలోని టేకుల సోమవారం లో 35 లక్షలు, పైల్వాన్ పురం లో 43.75 లక్షలు, రెడ్లరేపాకలో 66.20 లక్షలు, సుంకిశాలలో 47.5 లక్షలు, వెల్వర్తి 75.5 0 లక్షలు, కెర్చి పల్లి లో 24.75 లక్షలు, మొగిలి పాకలో 39.75 లక్షలు, తుర్కపల్లిలో 43.30 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడలు, గ్రామాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం వలిగొండ మండలానికి 5 కోట్ల 43 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభించామని, రైతులకు పునాదికాని కాలువ నిర్మాణం కోసం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిధులతో ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయించానని, రెండు సంవత్సరాలలోపు పునాది గాని కాలువ కు సాగునీరు అందించి తీరుతానని, రైతులక నెరవేస్తానని అన్నారు. మునుముందు వలిగొండ మండలాన్ని అన్ని అంగుళాలతో మోలిక వసతులు కల్పించి అభివృద్ధి పరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు కంకల కిష్టయ్య, డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వాలంభన దిశగా ఎదగాలి

భువనగిరి ,జులై 7 ప్రభాతవార్త:

ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో అధిక ప్రాధాన్యత ఇస్తుందని వాటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం భువనగిరి జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యుల సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని , కోటి మంది మహిళలు కోటీశ్వరులలుగా చేయాలన్న సంకల్పంతో స్వయం సహాయక సంఘాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారు.స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలను అందిస్తూ వివిధ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో వన మహోత్సవం



కార్యక్రమంలో బాగంగా ప్రణాళిక ప్రకారం లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా వృక్షసంపద పెరుగుతుందని, మానవ మనుగడకు మొక్కలు ప్రాణాధారం అని జిల్లా కలెక్టర్ సందేశాన్నిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,జిల్లా విజిలెన్స్ అధికారి ఉపేందర్ రెడ్డి, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి సురేష్ , యం.పి.డి.ఓ ,యం.పి.ఓ,ఏ.పి.ఓ , జిల్లా సమాఖ్య కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలి

బీబీనగర్, జులై 7 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్రప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 282 ను తక్షణమే రద్దు చేయాలని,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను బీబీనగర్ మండలంలో జయప్రదం చేయాలని కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం రోజున బీబీనగర్ లో కందాడి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో చంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో 11 సంవత్సరాలకు పైగా పరిపాలన చేస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువజనులు, విద్యార్థులు, వృత్తిదారుల సమస్యలను పరిష్కరించకపోగా వీరిపై నిత్యావసర వస్తువుల ధరలు పెంచి మరిన్ని భారాలను మోపిందని అన్నారు. దేశంలో కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడుదారులకు, ధనవంతులకు రాయితీలు ఇస్తూ వారికే మరిన్ని లాభాలు చేకూర్చే విధంగా విధానాలను రూపొందిస్తున్నదని అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చేసి కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు విధివిధానాలను తయారు చేసిందని అన్నారు. ఇవి గనక మన తెలంగాణ రాష్ట్రంలో అమలు జరిగితే పరిశ్రమల్లో పనిచేసేటువంటి కార్మికులకు ఇప్పటివరకు పొందిన సౌకర్యాలు, హక్కులు కోల్పోతారని అన్నారు. ఆరు కాలం కష్టపడి పండించిన పంటకు ధరను నిర్ణయించే అధికారం రైతుకు లేకపోవడం వల్ల మధ్య దళారులతో రైతులు మోసపోతున్నారని అన్నారు. ౹.అందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గమైన విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రజలందరూ రాజకీయాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. మండలంలోని అన్ని పరిశ్రమలు స్వచ్ఛందంగా మూసేసి నిరసన తెలుపాలన్నారు. గ్రామాల్లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు నిరసన తెలిపి మండల కేంద్రంలో జరుగు ప్రదర్శనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు ఎరుకలి బిక్షపతి, రేసు రామచంద్రా రెడ్డి, బాలబోయిన జంగయ్య, మాదాల శివకుమార్, చింతల సుబ్బారెడ్డి, అరిగె రామస్వామి, బద్దం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.


## దుబ్బాక గ్రామంలో ప్రధాన రోడ్డు ను వెంటనే మరమ్మత్తు చేయాలి

రామన్నపేట, జూలై 7 ప్రభాతవార్త

మండలంలోని దుబ్బాక గ్రామంలో గుంతలమయమై అస్తవ్యస్తంగా మారి ప్రమాదాల కారణమవుతున్న రామన్నపేట అమ్మనబోలు రోడ్డును వెంటనే మరమ్మతులు చేసి సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్ డిమాండ్ చేశారు. సిపిఎం దుబ్బాక గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్ అండ్ బి కార్యాలయంలో వినతిపత్రం అందజేసి అనంతరం వారు మాట్లాడుతూ దుబ్బాక గ్రామ పరిధిలో ఉన్న ప్రధాన రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా గుంతల మయంగా మారి ప్రయాణికులు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. తాత్కాలిక మరమ్మత్తు కోసం మట్టిపోయగా బురద మయంగా మారి ప్రయాణికులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని ,అనేకసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన పెడచేవన పెట్టడం సరికాదని అన్నారు. తీవ్రంగా పేరుకుపోయిన ప్రజా సమస్యను దృష్టిలో పెట్టుకొని తక్షణమే మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గుండాల నరేష్, సిపిఎం గ్రామ శాఖ నాయకులు వేముల అశోక్, గట్టు సుందర్, పుట్టల ఉదయ్ కుమార్,కొమ్ము నరేష్ గట్టు, జ్యోతిబసు పుట్టల,పవన్ గుండాల సాయి,ఏటెల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి వార్త



## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

భువనగిరి, జులై 7 ప్రభాతవార్త :

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 మాసాలు పూర్తి అయినా,ఆ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడం విచారకరమని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ అన్నారు . సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతు రావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధరణికోట నర్సింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని దివ్యాంగులకు పెన్షన్ నెలకు ఆరు వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు మచ్చ ఉపేందర్ గౌడ్, సింగం కర్ణాకర్ గొలనుకొండ లాలయ్య , జాగిలాపురం ఐలయ్య , సింగారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి దివిస్ ల్యాబొరేటరీస్ సేవలు అభినందనీయం

వలిగొండ జులై 7 ప్రభాతవార్త



: చౌటుప్పల్ మండలంలోని దివిస్ ల్యాబరేటరీస్ యాజమాన్యం గ్రామాల అభివృద్ధికి చేస్తున్న సేవలు అభినందనీయమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కంచరపల్లి గ్రామంలో దివిస్ సౌజన్యంతో ఐదు లక్షల 36వేల రూపాయల వ్యయంతో నిర్మించిన మంచినీటి శుద్ధి కర్మాగారా ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడుతూ ఒక్క వాటర్ ప్లాంట్ అనే కాకుండా గ్రామాలలో మోలిక వసతుల కల్పనకు, రైతాంగ సాగునీటి కాలువల మరమ్మత్తులకు అనేక నిధులు వెచ్చించి సేవలు చేయడం తోపాటు స్కూలు పిల్లలకు స్నాక్స్,హార్లిక్స్, పౌష్టికాహారం అందిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ప్లాంట్ నిర్మించి విద్యార్థులకు మంచినీటి అందిస్తున్న యాజమాన్యానికి, అసలు తెలుసుకొని మంజూరు చేయిస్తున్న ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివిస్ రైజింగ్ అధికారి కిషోర్ కుమార్, ఉద్యోగి సాయి కృష్ణ, మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్, వాకిటి అనంతరెడ్డి, రేసు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



*కొండమల్లేపల్లి,7జూలై,ప్రభాతవార్త:*

ఎమ్మార్పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మందల కృష్ణమాదిగ పుట్టినరోజు సందర్భంగా సోమవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు వస్కుల ఇద్దయ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ బిడ్డల పోరాటాలను నెమరువేసుకుంటూ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పేదప్రజలకు అండగా ఉన్న ఎమ్మార్పిఎస్ నాయకత్వాన్ని అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని అన్ని రాజకీయ పార్టీలను ఒక వేదికగా చేసి 31 సంవత్సరాలుగా చేసిన పోరాటాలను వివరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి, జెడ్పీటిసి మాజీ సలహదారులు పసునరి యుగందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, పాల్గొనగా, ఎమ్మార్పిఎస్ కొండమల్లేపల్లి ప్రధాన కార్యదర్శి అందుగుల జానయ్య, జిల్లా నాయకులు అందుగుల లింగయ్య, వస్కుల శ్రీనివాస్, మేడికొండ లక్ష్మయ్య, అందుగుల వెంకటేష్, వస్కుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**చిన్న అడిశర్లపల్లిలో:**

ఎమ్మార్పిఎస్ 31వఆవిర్భావ దినోత్సవం, ఎస్సీ వర్గీకరణ రథసారథి పద్మశ్రీ మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలను చిన్న అడిశర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు మాదిగ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి 31వ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు.

నేడు మాదిగ అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నానని 30 సంవత్సరాల పోరాట ఫలితంగా వర్గీకరణ సాధించకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రావుల వెంకటేశ్వర్లు యాదవ్, ఏడుపుల మల్లయ్యయాదవ్, పిల్లి శ్రీనివాస్ యాదవ్, పందుల బద్రిగౌడ్, ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, కంహార దేవేందర్, శెట్టిపల్లి శ్రీనివాస్, కూర సాలయ్య, కూర వెంకటయ్య, ఆదిరాల రమేష్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

**చింతకుంట్ల గ్రామంలో:**

ఎమ్మార్పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం చింతకుంట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మంద కృష్ణ మాదిగ పుట్టిన రోజు సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షులు వస్కుల శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ పోరాటాలను గుర్తు చేసుకున్నారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీనివాస్, ఎమ్మార్పిఎస్ కొండమల్లేపల్లి అధ్యక్షులు ఎదుల ఎల్లయ్య, సీనియర్ నాయకులు వసుకుల శ్రీనివాస్, పంది అంజయ్య, పంది రామస్వామి, పంది లక్ష్మయ్య, పంది సాయిలు, ఎదుల బుచ్చయ్య, ఎదుల అంజయ్య ఉదల నాగేష్, పంది నాగేష్, పంది దుర్గమ్మ, పంది వెంకటమ్మ, ఎదుల మేరమ్మ, మీనమ్మ, తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా కొండమల్లేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో జెండా ఎగురవేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ



*మర్రిగూడ,7జూలై,ప్రభాతవార్త:*

మండలంలోని ఎలక్షన్ బూత్ లెవెల్ అధికారులకు ఓటరు జాబితా సవరణపై ఈఆర్వో, ఆర్‌డివో శ్రీదేవి సమక్షంలో సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ తరగతలకు బిఎల్వోలు, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, డిటి చంద్రశేఖర్, ఆర్‌ఐ జమీర్, ట్రైనర్లు యం. వెంకటేశ్వర్లు, బి. బాలరాజు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

*చింతపల్లి,7జూలై,ప్రభాతవార్త:*



కేంద్రం ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధాలను నిరసిస్తూ ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో స్థానిక ఎంఈవో నీరుడు అంజయ్యకు మద్యాహ్న భోజన కార్మిక సంఘం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను 4కోడ్లుగా కుదించి కార్మిక హక్కులను కాలరాస్తుందని ,కేంద్రం ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని కోరారు. నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని అన్నారు. మద్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు రాక, మెస్ బిల్లులు అందక నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వమే గుడ్లు, గ్యాస్ సిలిండర్ అందించాలని, కనీస వేతనం 26వేల రూపాయలు ,పిఎఫ్, పిఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రతి నెల 5వ తారీఖులోపు జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంఓల ఏఐటియుసి చింతపల్లి మండల అధ్యక్షులు మాడుగుల సైదులు, సంఘం మండల నాయకులు వెంకటమ్మ, మణమ్మ, కౌసల్య, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి తో పాటు ఆల్వార్లు కొలువైన ఏకైక క్షేత్రం యాదగిరిగుట్ట




*యాదగిరిగుట్ట జూలై 7 ప్రభాతవా ర్త*

యాదగిరిగుట్ట లక్షీ ్మ నరసింహా స్వామి వారిని సోమవారం శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామచంద్ర జీయర్ స్వామి దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారము స్వామివారిని కార్యనిర్వాహణాధికారి వెంకట్రావు ఆధ్వర్యములో పూర్ణకుంభం స్వాగతం ఆలయ ప్రధాన అర్చకులు నల్లంతిగల్ లక్షీ ్మ నరసింహా చార్యులు, ఆర్చక బృందం పలికారు. అంతరాలయములో శ్రీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. .వేదపారాయణం వేద పండితులు చేయగా, ఆలయ ఏఈఓ జూసెట్టి కృష్ణ సత్కరించారు. చాతుర్మాసా దీక్ష ప్రారంభ మాసములో శ్రీ స్వామి వారిని దర్శించుకొని ధన్యులమైనట్లుగా పేర్కొన్నారు. ప్రతీ క్షేత్రములో భగవంతుడు కొలువై ఉంటుండగా ఈ క్షేత్రములో భగవంతుడితో పాటు ఆళ్వార్లు కూడా కొలువై ఉండటం ఈ క్షేత్ర విశిష్టత గా చెప్పారు. శ్రీ స్వామి వారి ఆశీస్సులు భక్తులందరకు ఉండాలని మంగళశాసనములు చేసారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న లింగంగౌడ్

*మర్రిగూడ,7జూలై,ప్రభాతవార్త:*



మర్రిగూడ మండలంలోని ఇందుర్తి గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు ఊరుపక్క మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన దశదిన కర్మ కార్యక్రమంలో సోమవారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరకు లింగంగౌడ్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు ఊరిపక్క నగేష్, యాదగిరి, పదం రవి, లపంగి భిక్షం, గిరి యాదయ్య, గిరి లింగయ్య, ముత్తయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.




## సిఎం రిలీఫ్‌ఫండ్ పేదలపాలిట వరం



*చండూరు రూరల్,7జూలై,ప్రభాతవార్త:*

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మండలంలో గల ఉడతలపల్లి గ్రామానికి మంజూరు అయిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం ఆధ్వర్యంలో సోమవారం లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రిలీఫ్‌ఫండ్ పేదలపాలిట వరమని, ప్రజా పాలనలో ప్రభుత్వం పేదప్రజలకు అండగా ఉంటుందన్నారు. లబ్దిదారులు బుషిపాక రాములమ్మకు 60వేలు, కావలి ఈశ్వరయ్య 28వేలు, బుషిపాక అజయ్ 27వేలు, బొమ్మరగోని లచ్చయ్య 14వేలు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంట తులసయ్య, బుషిపాక శంకర్, కావలి సురేష్, మెరుగు యాదయ్య, కావలి కెసిఆర్, బుషిపాక రాము, నల్లగంటి అనీల్, కారింగు నాగేష్, కావలి మారయ్య, కావలి నాగేష్, బుషిపాక రాములు, మెరుగు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



*చండూరు,7జూలై,ప్రభాతవార్త:*

చండూరు మండలంలోని వివిద గ్రామాలలోని పలువురికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో సిఎం సహాయనిధి రూ.6.,13,500 మంజూరు కాగా, సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం మండలకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద్కాలంలో ఆసుపత్రిలో చికిత్సపొందినవారికి సింఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని, నిరుపేదలకు ఇది వరంలాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండి సుజావుద్దీన్, మార్కెట్ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, మాజీ సర్పంచ్ సాపిడి రాములు, మాజీ ఎంపిటిసి విష్ణువర్ధన్ రెడ్డి, తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ మాజీ చైర్మన్ గజ్జెల కృష్ణారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, ఇటుక శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లెట్ల మారయ్య, తుమ్మలపల్లి రామలింగేశ్వరస్వామి ధర్మకర్తల మండలి సభ్యులు బోయపల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. జులై 07 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్షీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్షి ్మ చెంచులక్షి ్మ సమేత శ్రీ లక్షీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్షీ ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదిగల కోసం మరో అంబేద్కర్‌గా మందకృష్ణ మాదిగ

: ఎమ్మార్పీఎస్ నాయకులు!!
ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం,
మందకృష్ణ జన్మదినోత్సవ వేడుకలు

**చిట్యాల రూరల్, జులై 07, ప్రభాతవార్త :** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా నాయ కుడు బుస్సు శంకర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలోని అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గ్రామ కూడలిలోని ఎమ్మార్పీఎస్ దిమ్మె వద్ద ఆసంఘం గ్రామశాఖ అధ్యక్షుడు బుస్సు శ్రీకాంత్ మాదిగ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవసా ్థపకుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి




75 ఏళ్ళు గడిచినా మాదిగలకు విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక రంగాలలో అన్యాయం జరుగుతుందని, భారత రాజ్యాంగం సిద్ధాంతాలకు అనుగుణంగా సామాజిక న్యాయం సాధించడం లక్ష్యంగా 30ఏళ్ల సుదీర్ఘ పోరాటాల తర్వాత ఎస్సీ వర్గీకరణ సాధించి మాదిగల అభివృద్ధికి బంగారు బాటలు వేసిన మరో అంబేద్కర్ మందకృష్ణ మాదిగ కొనియాడారు. మాదిగ జాతి అభివృద్ధికి, మాదిగల హక్కుల కోసం ఏబీసీడీ వర్గీకరణకు అలేపెరగని పోరాటం చేసిన మందకృష్ణ జన్మదిన వేడుకలు జరుపు కోవడం సంతోషంగా ఉందన్నారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపు కోవాలని, ఆయన ఆయురా రోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో గౌరవ సలహాదారులు దుబ్బ కుమార స్వామి, బుస్సు నరసింహ, కత్తుల లింగస్వామి, సీనియర్ నాయకులు బుస్సు మధుసూదన్, రెడపాక మల్లయ్య, బుస్సు శ్రీనివాస్, రెడపాక శంకర్, ప్రధానకార్యదర్శి కాసర్ల రాజు, ఉపాధ్యక్షులు జిల్లా వెంకటేష్, బోయ మత్స్యగిరి, కోశాధికారి కురుమతి లింగస్వామి, సహాయకార్యదర్శి రత్నం ఆనంద్, కార్యవర్గ సభ్యులు జిల్లా లింగస్వామి, రత్నం నాగేష్, కాసర్ల అశ్విని కుమార్, నాయకులు బుస్సు మురళీ, రెడపాక తరుణ్, రెడపాక మధు, రత్నం వెంకటేష్, బుస్సు భాస్కర్, రత్నం ప్రశాంత్, బుస్సు వరప్రసాద్, బుస్సు జాషువా, చెరుకుపల్లి ధర్మతేజ, సిద్దు పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న ఇద్దరు యువకుల అరెస్ట్

చిట్యాల, జులై 7, ప్రభాతవార్త

చెడు వ్యసనాలకు బానిసలై జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలని ఆశతో ఇద్దరు యువకులు గంజాయి అమ్ముతూ తాళం వేసిన ఇండ్లలో దొంగతనాలు చేస్తూ చిట్యాల ప్రాంతంలో గంజాయిని అమ్మడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. సిఐ నాగరాజు ఎస్ ఐ రవి కుమార్ లు తెలిపిన వివరముల ప్రకారం హైదరాబాదులోని మీరు పేటకు చెందిన దండవుల శివకుమార్, బి.యన్.రెడ్డి నగర్ కు చెందిన తలారి మనోజ్ కుమార్ లు చెడు వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బులు సంపాదించడం కోసం గంజాయి అమ్ముతున్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న మాదకద్రవ్యాల నిర్మూలన లో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ పవర్ ఆదేశాల మేరకు డిఎస్పి శివశంకర్ రెడ్డి సూచనల మేరకు పోలీస్ సిబ్బంది పలు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్న సమయంలో సోమవారం ఉదయం 6



గంటలకు చిట్యాల శివారులోని రైల్వే క్రాస్ రోడ్ వద్ద ఇద్దరు వ్యక్తుల వద్ద గంజాయి ఉన్నదని అమ్మడానికి ఉపయోగిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై రవికుమార్ మరియు సిబ్బంది వెళ్లి అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద నుండి 1250 గ్రాముల గంజాయిని లెనోవా లాప్టాప్, మూడు చేతి గడియారలు, ఒక సెల్ఫోన్, ఆటోను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు చేసినట్లు వారు తెలిపారు.

## అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

శంకుస్థాపన పలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 7** అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తాం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, సోమవారం నాడు కేతేపల్లి మండలంలోని బండపాలెం గ్రామంలో 11 ఇండ్లలకు, కొండకిందిగూడెం గ్రామంలో 28 ఇండ్లలకు, చెరుకుపల్లి గ్రామంలో 41 ఇండ్లకు శంకుస్థాపన చేశారు, అనంతరం, చీకటి గూడెం,గ్రామంలో మంజూరైన 21 ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన మండలి మాజీడిప్యూటీ చైర్మన్ నేతివిద్యాసాగర్,ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, నకిరేకల్ మార్కెట్ 2చెర్మన్ గుత్తా మంజులమాధవ్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ అధికారి పురుషోత్తం, బొజ్జ సుందర్ , కోట మల్లికార్జున్, కోట పుల్లయ్య, దాచేపల్లి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు, మట్టి సల్మాన్ ,మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనలో పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టర్ కు వినతి

కట్టంగూర్, జూలై 7, ప్రభాతవార్త,

కట్టంగూర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం పథకాల అమలులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం బిజెపి జిల్లా నాయకులు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. మండలం లోని వివిధ గ్రామాలలో నిరుపేదలైన ప్రజలు అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేయాలని, ఇప్పటివరకు రుణమాఫీ పొందని రైతులకు వెంటనే రైతు రుణమాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా భూములు సాగు చేస్తున్నప్పటికీ, వారి పట్టాదారు పాస్ బుక్ లలో పేర్లు లేకపోవడం లేదా ఇతర సాంకేతిక కారణాల వల్ల రైతు భరోసా పథకానికి అర్హులైన చాలా మంది రైతులు లబ్ధి పొందలేక పోతున్నారని, అటువంటి అర్హులైన రైతులకు భూముల వివరాలను సరిచేసి, వారికి రైతు భరోసా పథకాన్ని వర్తింపజేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని చాలా మంది నిరుద్యగ యువతకు సరైన శిక్షణ, ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల తీవ్ర నిరాశలో ఉన్నారు. అర్హులైన యువకులకు రాజీవ్ యువ వికాసం పదకం ద్వారా నైపుణ్యాభివృద్ధి శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కల్పించి, వారిని ఆర్థికంగా ఆదుకోవాలని కలెక్టర్కు అందజేసిన వినతి పత్రంలో వెంకటేశ్వర్లు గౌడ్ కోరారు. కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన వారిలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు నీలం నాగరాజు గౌడ్, బూత్ అధ్యక్షులు గంజి ఆంజనేయులు, నాగచైతన్య తదితరులు పాల్గొన్నారు.






## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

చిట్యాల రూరల్, జూలై 07, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాకాల బచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందారు. వైద్య ఖర్చుల భారం తట్టుకోలేని స్థితిలో సంబంధిత బిల్లులను జతపరిచి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సహాయంతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేశారు. దీంతో ఆయనకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.1.20 లక్షల విలువైన చెక్కును ఆగ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, పాకాల దినేష్, కురుపటి లింగయ్య, ఉయ్యాల నరేష్, గుత్తా రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వానాకాలం సాగు చేస్తున్న పత్తి పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి పురుషోత్తం

ప్రభాతవార్త కేతేపల్లి జూలై 7



ఈ రోజు కేతేపల్లి మండల పరిధిలోని తుంగతుర్తి గ్రామంలో ప్రస్తుతం వానాకాలం సాగుచేస్తున్న పత్తి పొలాలను మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం పరిశీలించటం జరిగింది,ప్రస్తుతం పత్తి పంట విత్తనాలు వేసి 2030 రోజుల దశలో ఉంది.పత్తి పంటలో గడ్డి వెడల్పాటి ఆకులు గల కలుపును గుర్తించటం జరిగింది, కలుపు నివారణకు అంతర కృషి చేయటా నికి అనుకూలంగా ఉన్నది,అలా కానీ స్థితిలో ఎకరానికి క్విజా లోఫోస్ ఇ ఇథైల్ 400, 200 లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి, వెడల్పాటి ఆకు సమస్య అధికంగా ఉన్నాయెడల ఎకరాకు పైరితాయో బ్యాక్ సోడియం 250 ను 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి, అదేవిధంగా రైతు సోదరులు సిఫారసు చేసిన నత్రజని పోటాష్ ఎరువులు నాలుగు సమ భాగాలుగా చేసి విత్తిన 20,40,60,80 రోజులకు వేయాలి.ఈ క్షేత్ర పర్యటనలో ఏవో పురుషోత్తం, రైతులు వెంకన్న, శోభన్,పాల్గొన్నారు.

## జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**నకిరేకల్. ప్రభాతవార్త .జూలై 7** ఈనెల జూలై 9 నాడు కార్మిక కర్షక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో కార్మిక కర్షక లోకం పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాలను వారానికి 48 గంటలు అంటే రోజుకు 10 గంటలు తగ్గకుండా ఉద్యోగులు పనిచేయాలని జీవో విడుదల చేసినది ముఖ్యంగా కార్మికులను మరింత బానిసలుగా మార్చే కుట్ర ఉందన్నారు గుజరాత్ కర్ణాటక రాష్ట్రాలలో అమలు చేస్తూ 282 జీవోను విడుదల చేసినవి అట్టి జీవోను వెంటనే ఒక సమరించుకోవాలి ముఖ్యంగా మోడీ సర్కారు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను కార్మిక వర్గానికి మరణ శాసనం లాంటిదని అన్నారు వాణిజ్య సంస్థలలో అమలు చేయాలని ముఖ్యంగా ఈ యొక్క జీవో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చీకటి ఒప్పందాలకు నిదర్శనమని అన్నారు ఈ సమ్మెకు ఎర్ర జెండా పార్టీ అండగా భరోసాగా ఉంటుందన్నారు ఈ సమావేశంలో టౌన్ కార్యదర్శి వంటపాక వెంకటేశ్వర్లు ఒంటెపాక కృష్ణ ఏర్పుల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి .

**నల్గొండ .ప్రతినిధి. ప్రభాతవార్త జూలై.౦ 7** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లా స్థాయిలో వచ్చిన ఫిర్యాదులు జిల్లా అధికారులతో పాటు, మండల స్థాయి అధికారులకు మార్క్ చేయడం జరుగుతున్నదని అయితే అలా వచ్చిన వాటిని అధికారులు వారి స్థాయిలోనే పరిష్కరించే చర్యలు తీసుకోవాలని, అలా కాకుండా తిరిగి కింది స్థాయికి పంపించవద్దని, ఒకవేళ సమస్యను పరిష్కరించడంలో ఏమైనా ఇబ్బంది ఉంటే పిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. రేషన్ కార్డుల దరఖాస్తులను పౌరసరఫరాల అధికారులు క్షుణ్ణంగా పర్యవేక్షించాలని, రేషన్ కార్డుకు చేసుకున్న దరఖాస్తు తిరస్కరణకు గురైతే స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు వారి పరిధిలోని కేజీబీవీలను సందర్శించాలని, కేజీబీవీ లలో తక్షణ పనుల నిమిత్తం 20000 రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అయితే సంబంధిత కేజీబీవిల ప్రత్యేక అధికారులు వారికి నచ్చిన పనులు కాకుండా, అవసరమైన వాటిని ప్రతిపాదించాలని సూచించారు .చాలా కేజీబీవీలలో కోతుల బెడద కారణంగా ఫెన్సింగ్ అవసరం ఉన్నట్లు



తమ దృష్టికి వచ్చిందని, సిమెంట్ ఫెన్సింగ్ కు ఎక్కువ ఖర్చు అయ్యే అవకాశం ఉన్నందున, ఇతర ఫెన్సింగ్ ప్రతిపాదించాలని చెప్పారు.కాగా ఈ సోమవారం మొత్తం (70) ఫిర్యాదులు రాగా, రెవిన్యూ శాఖకు (47),జిల్లా అధికారులకు (23) వచ్చాయి. అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,గృహ నిర్మాణ పీడీ రాజకుమార్, ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి ,జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు .

# అక్రమంగా మట్టి తరలింపు

చోద్యం చూస్తున్న అధికారులు..

అధికారుల అండతోనే మట్టి దందా



**నిడమనూరు ప్రభాత వార్త జులై 7** నిడమనూరు మండలంలోని ముప్పారం గ్రామ శివారు సర్వే నెంబర్ 153లో ఉన్న అసైన్డ్ భూమిలో అక్రమ మట్టి దందా మూడు పువ్వులు, ఆరు కాయలు అన్నచందంగా జోరుగా కొనసాగుతుంది. సామాన్యుడు ఒక ట్రాక్టర్ మట్టి తోలుకోవాలంటే అనుమతి అడిగే అధికారులు అసైన్డ్ భూమిలో అక్రమ మట్టి దందా కొనసాగుతున్న అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. గ్రామానికి చెందిన అధికార పార్టీ ఓ నాయకుడు ఈ అక్రమ దందాకు తెరలేపి దందాను సాగిస్తున్నాడు. మట్టికి డిమాండ్ పెరగడంతో అవకాశాన్ని అనుగుణంగా మలుచుకొని ఆ నాయకుడు మట్టి రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు, ఎలాంటి అనుమతులు లేకుండా అసైన్డ్ భూమి లో రెండు జెసిబి ల సాయంతో మట్టిని ట్రాక్టర్లలో నింపి రాత్రికి రాత్రే ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న అధికారులు మాత్రం పట్టి పట్టినట్టుగా వ్యవహరిస్తున్నా రు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో పదుల సంఖ్యలో ట్రాక్టర్ల మట్టిని దర్జాగా నిత్యం ట్రాక్టర్ల ద్వారా మట్టిని తోడేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దూరాన్ని బట్టి ట్రాక్టర్ మట్టి ధర నిర్ణయించి వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి, అక్రమంగా మట్టి తరలిస్తున్న విషయంపై రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని రెవిన్యూ అధికారులు పేర్కొనగా సదరు మట్టి దందా నిర్వాహకుడి నీ ఈ విషయమై వివరణ కోరితే ఇది అసైన్డ్ భూమి కాదని తన పట్టా భూమిలో మట్టిని తరలిస్తున్నట్లు తెలపగా రాత్రి సమయంలో అక్రమంగా మట్టిని తరలించడం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై తాసిల్దార్ జంగాల కృష్ణయ్యను వివరణ కోరగా ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. అక్రమ మట్టి దందా యదేచ్చగా కొనసాగుతున్న రెవెన్యూ అధికారులు, పోలీసులు పట్టీ పట్టనట్లుగా వ్యవహరించడంపై పలు అనుమానాలకు భావిస్తుంది. ఇప్పటికైనా అధికారులు సమగ్ర విచారణ చేపట్టి ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి

రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి

పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హాలియా. ప్రభాతవార్త. జూలై.౦ 7** పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసు కుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధి కారులకు సూచించారు.డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో సోమవారం నాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై మంత్రి సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జటిలం చేయవద్దని అటవీ శాఖ అధికారులను సూచించారు నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 40 !!50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని



అయితే వివిధ నిబంధనలు చూపుతూ అటవీ శాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రి వేస్తున్నారని అన్నారు ఈ అంశంపై రెవెన్యూ ఫారెస్ట్ విభాగాల సమయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ రత్నాకర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జై శ్రీనివాస్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర విద్యాశాఖ అధికారులు

జూలై 7 ప్రభాతవార్త తిప్పర్తి

తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డి ఐ ఈవో దుశ్ర నాయక్ బోర్డ్ ఆఫ్ ఇంటర్ జాయింట్ సెక్రెటరీ భీమా సింగ్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులు ఆధ్యాపకులతో కాలేజీలో ఉన్న సమస్యలపై చర్చించారు అడ్మిషన్ పెంపు కళాశాల విద్యార్థులకు ప్రతిరోజు ఒక గంట క్రీడలు సాంస్కృతి యొక్క కార్యక్రమాలు ఏర్పాటుకు ట్రిబుల్ ఐటీ నేటు ఎంసెట్ కొరకు అకాడమీ ఫిజిక్స్ వంటి ప్రముఖ సంస్థలచే ఆన్లైన్ శిక్షణ ఉంటుందని ప్రభుత్వ కళాశాలలో చదివిన ఎంసెట్ చేరే విద్యార్థులకు వారి ర్యాంకులు బట్టి ఎలాంటి కాలేజీలో వచ్చిన పూర్తి ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తుందని వారు అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు వెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజశేఖర్. అధ్యాపకులు జానకి రాములు. బ్రహ్మాచారి. ఉష. సమత. గిరి. సతీష్ తదితరులు ఉన్నారు



## నల్లగొండ వార్త

# గ్రీవెన్స్ డే పలు ఫిర్యాదులను పరిశీలించిన: జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని

అధికారులకు ఆదేశం



**నల్గొండ .ప్రతినిధి. ప్రభాతవార్త.** జూలై. 07ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 68 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పి తెలిపారు. ఎస్పి ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

# ఫీల్ అసిస్టెంట్ అక్రమాలపై కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చిన సిపిఎం నాయకులు

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జులై 08:** మండల పరిధిలోని రాజవరం గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న కప్పల సైదులు అక్రమాల గురించి భారత కమ్యూనిస్ట్ పార్టీ మారకిస్ట్ తిరుమలగిరి మండల కమిటీ కలెక్టర్ కి సోమవారం వినతి పత్రం ఇచ్చారు. ఉపాధి హామీ పని చేయిస్తూ పనిని దూర ప్రాంతంలో పెట్టి తన యొక్క సొంత వాహనం అయినటువంటి ట్రాక్టర్ లో కర్రలు తాడులు కట్టి కూలీల ప్రాణాలతో చెలగాటం అడుతు అక్కడ ఉంచి కూలీలని పని ప్రదేశానికి తరలించి వాళ్ళ దగ్గర నుంచి చార్జి డబ్బులు వసూలు చేస్తున్నాడు అని సుమారు 2024 నుంచి 2025 సంవత్సరం వరకు ట్రాక్టర్ 1 లక్ష రూపాయలు వసూలు చేశాడు అని అంతేకాకుండా ఉపాధి హామీ పని చేసిన కూలీలకు సరిఅయిన వేతనం వారానికి 1800 రూపాయల చొప్పున వేయిస్తా అని వారి దగ్గర నుంచి డబ్బులు 200 రూపాయలు వసూలు చేస్తున్నాడు అని ఎందుకు డబ్బులు ఇవ్వలని గ్రామస్థులు అడగగా మీరు చేసిన పనికి ఎక్కువ డబ్బులు వేయించాలి అంటే అక్కడే విధులు నిర్వర్తిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ (గితి) కార్తీక్ రెడ్డికి కి ఇవ్వలని చెప్పి అమాయకపు కూలీలను మోసం చేస్తూ వాటాలు వేసుకుంటున్న ఫీల్డ్ అసిస్టెంట్ మరియు టెక్నికల్ అసిస్టట్ రెండు సంవత్సరాల పేరు మీద మొత్తం సుమారు 3 లక్షల రూపాయలు కూలీల దగ్గర నుంచి వస్సులు చేసినటు వంటి ఫీల్డ్ అసిస్టెంట్ మరియు టెక్నికల్ అసిస్టెంట్ పై చట్ట పరమాయ్యిన చర్యలు తీసుకొని అక్కడ ఉన్న గ్రామస్తులకి కూలీలకి తగు న్యాయం చేయగలరని విన్నవించుకున్నారు ఈ కార్యక్రమం లోభారత కమ్యూనిస్టు పార్టీ తిరుమలగిరి మండల కమిటీ సభ్యులు జగదీశ్ పుల్లన్న రవీందర్ పాల్గొన్నారు



# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడదాం

## .42 శాతం రిజర్వేషన్ తర్వాతే ఎన్నికలు జరపాలి.. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య



*.కోదాడ, జూన్ 7, ప్రభాతవార్త :*

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచకుండా ప్రజలను మభ్యపెడుతుక్నాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవటంతో పాటు రైతులకు అవసరమైన యూరియాను కూడా సకాలంలో సరఫరా చేయకపోవడం దురదృష్టకరమన్నారు. సంబంధితశాఖల అధికారులను అప్రమత్తం చేసి సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలతో కలిసి ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామన్నారు. తెలంగాణ ఆంధ్ర సరిహద్దుల నుండి గంజాయి కోదాడ డివిజన్లోని మండలాలతోపాటు గ్రామాలలో కూడా విక్రయించడంతో యువకులు మత్తులో మునిగి నిర్వీర్యం అవుతున్నారని, ఇటీవల కోదాడ మండలం దొరకుంట ,అనంతగిరి మండల లోని పలు గ్రామాల్లో గంజాయి పట్టుబడ్డ విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గతంలో గంజాయి, ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని గగ్గోలు పెట్టిన వీరు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారన్నారు. పోలీసులతో కుమ్మక్కై ఆంధ్రా నుంచి ఇసుకను దళారులు అక్రమంగా రవాణా చేయడంతో పాటు పైలట్ ప్రాజెక్టు గ్రామాల పేరిట పాలేరు వాగు పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తూ ఎక్కువ రేటుకు అమ్ముతున్నప్పటికీ పట్టించుకునే దిక్కేలేదనన్నారు. గత ప్రభుత్వ హయాంలో పట్టణాలు పల్లెలు పచ్చదనంతో కళకళ లాడిన విషయాన్ని గుర్తు చేస్తూ నేడు గ్రామాల్లో ట్రాక్టర్ డీజిల్ కు డబ్బులు లేక పారిశుధ్య లోపంతో కంపు కొడుతున్నాయని విమర్శించారు. మున్సిపాలిటీ మురికి కూపంగా మారిందని, సంబంధిత అధికారులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నప్పటికీ పట్టించుకునే దిక్కే లేదన్నారు. ప్రభుత్వ దవఖానాలో రెండు సంవత్సరాలుగా ప్రసూతి వైద్యురాలు లేక నిరుపేదలు వేలాది రూపాయల ఖర్చుతో ప్రైవేటు దవఖానాలను ఆశ్రయించాల్సి వస్తుందని, సమీక్షల వల్ల ఏం ప్రయోజనం ఉందని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు పరాభవం తప్పదన్నారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్కు బుద్ధి చెప్పి అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు నయీమ్ మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, నర్సిరెడ్డి, జానకి రామాచారి, భూపాల్ రెడ్డి, నాయకులు సురేష్ నాయుడు, మద్ది మధుసూదన్ రెడ్డి, ఇమ్రాన్ ఖాన్, కర్ల సుందర్ బాబు, కౌన్సిలర్లు మామిడి రామారావు, కందుల చంద్రశేఖర్, అల్వాల వెంకట్,లలిత, నియోజకవర్గ పార్టీ నాయకులు ఇమ్రాన్, జిల్లా నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రెయిన్ సిమెంట్ పరిశ్రమకు జాతీయ స్థాయి ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డు

*మేళ్లచెరువు జూలై 7 ప్రభాతవార్త*

మండలంలోని రామాపురం గ్రామ పంచాయితీ పరిధిలోగల రెయిన్ సిమెంట్ పరిశ్రమకు వరుసగా 3వసారి జాతీయస్థాయి ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డ్ దక్కింది. సోమవారం జైపూర్లోని ఇంటర్నేషనల్ సెంటర్లో ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో జరిగి న జాతీయస్థాయి అవార్డు ప్రదానోత్సవం సభలో కేంద్ర బొగ్గు మరియు గనులశాఖ మంత్రి కిషన్రెడ్డి చేతుల మీదుగా జాతీయస్థాయి ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డును పరిశ్రమ వర్క్స్ జనరల్ మేనేజర్ 




ఆవుల సీతారాంరెడ్డి, మైన్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డిలు అందుకున్నారు. శాస్త్రీయ పద్ధతిలో కేంద్ర,రా ష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు గనుల నిర్వహణ, భారీ స్థాయిలో మొక్కలు పెంపకం, పర్యావరణ పరిరక్షణ, సంస్థ చేపట్టిన సుస్థిరమైన అభివృద్ధి, సిఎస్ఆర్ కార్యకలాపాలు శ్రద్ధగా నిర్వహించినందుకు జాతీయస్థాయి అవార్డ్ దక్కింది. ఈ కార్యక్రమాలలో రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్లాల్శర్మతోపాటు ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమలో ఉద్యోగులను, కార్మికులను అభినందించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో డీజిఎం చెరుకువాడ వెంకటేశ్వరరావుతోపాటు అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలి

*హుజూర్ నగర్ టౌన్,జులై 7, ప్రభాతవార్త :*



జూలై 9న జరిగే కార్మిక సంఘాల దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవం తం చేయాలని ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవ య్య పిలుపు నిచ్చారు. సోమ వారం ఇందిరా భవన్ లో మాట్లా డుతూ జులై 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని అయన కోరారు. బిజెపి మోదీ ప్రభుత్వం ప్రజా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ హుజూర్ నగర్ పట్టణంలో ఆల్ ట్రేడ్ యూ నియన్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం లో ఐ ఎన్ టి యు సి బ్లాక్ అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, ఐఎన్టియు సి మండల అధ్యక్షు లు మేళ్ళచెరువు ముక్కంటి, ఏఐటీయూ సీ బిల్డింగ్ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి ప్రసాద్, నాయకులు సలిగంటి జానయ్య, చప్పిడి సావిత్రి, మేకపోతుల వీరబాబు గౌడ్, లోకల్ ఆటో యూనియన్ నాయకులు కోళ్ళూరి రాము, కాకిలేటి సుబ్బారావు, వీరన్న, కామిశెట్టి అంజయ్య పాల్గొన్నారు

## సాగర్ సిమెంట్ పరిశ్రమకు ఫైవ్ స్టార్ రేటింగ్



*మఠంపల్లి. జూలై 07 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని సాగర్ సిమెంట్స్ పరిశ్రమకు మూడోసారి మైనింగ్ విభాగంలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డు దక్కింది.దీంతో హ్యాట్రిక్ ఫైవ్ స్టార్ రేటింగ్ దక్కినట్లు యింది. సోమవారం పరిశ్రమ మైనింగ్ అధికారులు మాట్లాడుతూ ప్రతి ఏటా ఇండియన్ బ్యూరోక్రసీ ఆఫ్ మైన్స్ ఇస్తున్న ఫైవ్ స్టార్ రేటింగ్ ప్రధానం చేస్తుందన్నారు. గనుల మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసిన రేటింగ్ విధానంలో గనుల అత్యుత్తమ పద్ధతుల ద్వారా ఉత్పత్తిని సాధించడానికి ప్రోత్సహిస్తుందనీ,2023-24 కు గాను అత్యంత పర్యావరణ, పరిరక్షణ శాస్త్రీయ, సమర్ధవం తమైన మైనింగ్ విధానం అవలంబించడం ద్వారా వరుసగా తమ పరిశ్రమకు మూడవసారి ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డు దక్కిందన్నారు.ఈఅవార్డును ఇంటర్నేషనల్ సెంటర్ జైపూర్ లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా సమ్మిడి సిద్ధారెడ్డి అందుకున్నారు ఈ కార్యక్రమంలో బిఎస్పి రాజు, సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు. అవార్డు రావడం పట్ల పరిశ్రమంలో మైనింగ్ లో పనిచేస్తున్న కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు.

## దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలి



*తుర్కపల్లి, జూలై 7 ప్రభాతవార్త*

జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో తెలుగు తల్లి విగ్రహం వద్ద సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సమ్మె బుక్ లెట్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తలారి మాతయ్య ,సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుండెబోయిన వెంకటేశం ,గుండెబోయిన రాజు, కోట శ్రవణ్ ,ఆంజనేయులు, జిపి కార్మికులు మాధవి, సుశీల, మల్లేశం పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవం

*చిలుకూరు జులై 7 ప్రభాతవార్త*



మ్తండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రావ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పోరాటం పోరా టం ఫలితం గానే ఎస్సీ వర్గీకరణ అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి ఆంజనేయులు శ్రీను మాదిగ మల్లేపంగు సూరి మాదిగ కందుకూరి కృష్ణమూర్తి మాదిగ కాంపాటి రంజిత్ కుమార్ మాదిగ మల్లెపంగు రాములు మాదిగ కందుకూరి శివ మాదిగ సిద్దల రాజు పాల్గొన్నారు.

## ఘనంగా మొహరం పండుగ వేడుకలు

*మునగాల జూలై 7 ప్రభాతవార్త*

జగన్నాధపురం లో మొహరం పండగ వేడుకలు భక్తిశ్రద్ధలతో కుల మతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక పీర్ల చావడి వద్ద పీర్లను ఊరేగింపు గా గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ ఊరేగింపు చేశారు. డప్పు వాయిద్యాలతో కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ పీర్ల పండుగ అని ముస్లిం సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముజావర్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ల సమ్మెను విజయవంతం చేయాలి

*మునగాల జులై 7 ప్రభాతవార్త*

జులై 14 నుంచి చేపట్టే ఆర్టిజన్ల సమ్మెను విజయవంతం చేయాలని మునగాల మండల కేంద్రంలో పోస్టుల ఆవిష్కరించారు. యూనియన్ల కు సంబంధం లేకుండా ప్రతి ఒక్క ఆర్టిజన్ కార్మికుడు యూనియన్ల కు అతీతంగా జూలై 14 వ తేదీ నుంచి సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఒకే సంస్థలో రెండు రూల్స్ తీసుకురావడం అన్యాయ మని విమర్శించారు. స్టాండింగ్ ఆర్డర్స్ ను రద్దుచేసి ఏపీ ఎస్ ఈబీ రూల్స్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రామ చంద్రు, బత్తిని. రామారావు, సాయి చందు, సైదిరెడ్డి, రవి ,రామాచారి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




*అనంతగిరి జులై 07 ప్రభాత వార్త :*

వాయిలసింగారం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు కలకొండ శేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జెండాను వేణు ఆవిష్కరించారు. పేద ప్రజలకు మంచి వైద్యం అందాలని ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేయాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో పోరాటాలు చేసి ఎబిసిడి వర్గీకరణను నేడు సాధించారని కొనియాడారు.బొడ్డుపల్లి ప్రవీణ్,కొండేటి కోటయ్య,మేళ్లచెరువు గురవయ్య,నందిగామ అశోక్,గోడపురి కోటయ్య తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల స్కాలర్‌షిప్, రీయంబర్స్‌మెంట్ ఫీజులు విడుదల చేయాలి

మిర్యాలగూడ, జూలై 7 ప్రభాతవార్త

స్కాలర్‌షిప్, రీయంబర్స్‌మెంట్ ఫీజులు తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటిసభ్యులు ఖమ్మంపాటి శంకర్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటి అధ్వర్యంలోపట్టణంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్కాలర్‌షిప్, రీయంబర్స్‌మెంట్ ఫీజు ప్రభుత్వాల బిక్షా కాదని విద్యార్థులహక్కు అన్నారు. ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ వర్గాలు ఉన్నత విద్య అందుకొని సమాజంలో ఉన్నతమైనస్థాయిలో ఉండడం ద్వారానే ఈ సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజా పాలన పేరుతో మాయమాటలుచెప్పుతూ కాలం గడుపుతుందని, అదే విధంగా స్కాలర్‌షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులజీవితాలు అంధకారంలోకి నెట్టబడుతున్నాయన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లించకపోతే విద్యార్థులు తమ కళాశాల ఫీజులను స్వంతంగా చెల్లించలేక విద్యను మధ్యలోనే నిలిపివేయాల్సి వస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం



విద్యార్థుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో పెద్ద ఎత్తున అందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అకారపు నరేష్, రాష్ట్ర కమిటి సభ్యుడు కుర్రా సైదానాయక్,డివిజన్ అధ్యక్షులు జగన్‌నాయక్, జిల్లా కమిటి సభ్యులు న్యూమాన్ ప్రసన్న, సంపత్, అనిల్, అకిల్, కోటేష్, సాయి, మణి, బన్నీ, తరుణ్, కిరణ్, వెంకటేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.




# ఎస్‌పిఆర్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

-రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్

మిర్యాలగూడ, జూలై 7 ప్రభాతవార్త



ఎస్‌పిఆర్ పాఠశాల యాజ మాన్యంపై చర్యలు తీసుకోవాలని బిసి యువజన సంఘంఅధ్వర్యంలో సో మవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యా లయంలో వినతిపత్రాన్ని ఒడజేశారు. ఈ సందర్భంగాబిసి యు వజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడమండలం గూడూరు సమీపంలో ఎస్‌పిఆర్ పాఠశాల, హాస్టల్ డంపింగ్‌యార్డ్‌కు సమీపంలోనిర్వహించడంతో విద్యార్థులు దుర్వాసనతో అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. తక్షణమే పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. అయన వెంట గంగాధర్, నరేష్, శైలేందర్, రమేష్, నవీన్, అజయ్‌లున్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



త్రిపురార ం. ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణ తోనే వెనుకబడిన ఎస్సీ ఉపకులాల సామాజిక ఆర్థికా భివృద్ధి సాధ్యమని ఆకాంక్షి ంచి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మూడు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్ ) 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.పెద్దదేవులపల్లి గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకులు, సామాజిక కార్యకర్త ఇ రిగి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం పేదలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల, మాదిగ ఉపకులాల తో పాటు సామాజిక భద్రత, వికలాంగుల పెన్షన్ల పెంపు, ఆరోగ్యశ్రీ రూపకల్పన స్ఫూర్తి ప్రదాత మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ సామాజిక వర్గంలోని అన్ని వెనుకబడిన కులాలకు విద్యా,ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో జనాభా ప్రాతిపదికన వర్గీకరణ అవసరమని భావించిన మందకృష్ణ మాదిగ కృషి, పట్టుదలతో ఆ సామాజిక వర్గంలోని అన్ని కులాలను జనాభా ప్రాతిపదికన మూడు గ్రూపులుగా విభజించి చట్ట రూపంలో అమలులోకి వచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని ఆయా సామాజిక వర్గాలకు ప్రజలు విద్యా, ఉద్యోగపరంగా వినియోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. విద్యతోనే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. రిజర్వేషన్లు ఎవరో పెట్టిన బిక్ష కాదని, భారత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు అందించిన గొప్ప వరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగి వెంకన్న, కొండా రమేష్, కోటేష్, ఖలీల్ సైదులు, సురేష్, కార్తీక్ తదితరులున్నారు.

# పలు బాధిత కుటుంబాలకు పరామర్శ

త్రిపురారం. ప్రభాతవార్త:

మండలంలోని మాటూర్, దుగ్గెపల్లి గ్రామాల కి చెందిన ప్రజా కళాకారుడు కలకొండ( బొట్టు) శ్రీనివాస్, కందుల రమేష్ లు ఆకస్మికంగా మృతి చెందటంతో వారి కుటుంబాలను సోమవారం నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ పరామర్శించి కుటుంబ సభ్యులని ఓదార్చారు. వారి చిత్రపటాల కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానన్నారు. అదేవిధంగా మండలంలోని చెన్నాయి పాలెం గ్రామానికి చెందిన కొనకంచి సత్యనారాయణ ఇటీవల కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం తెలుసుకొని ఆయనను ఆయన స్వగ్రామంలో పరామర్శించారు. ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బారాస మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, మాజీ ఏం సి చైర్మన్ కామర్ల జానయ్య, మాజీ ఎంపీటీసీలు మజ్జిగ పు వెంకట్ రెడ్డి, రవి నాయక్, ఫాక్స్ వైస్ చైర్మన్ గుండెబో యిన వెంకటేశ్వర్లు యాదవ్, నాయకులు శ్యాంసుందర్ రెడ్డి,మడుపు వెంకటేశ్వర్లు, బైరం కృష్ణ, నరసింహ గౌడ్, దైద రవి, పోల గాని వెంకటయ్య, కత్తి వెంకటేశ్వర్లు, చింతకాయల యాదయ్య, కొండల్, మేకల శంకర్, శివ శంకర మల్లయ్యతదితరులు ఉన్నారు.

# ప్రజలు మళ్ళీ కేసీఆర్ ని కోరుకుంటున్నారు

. త్రిపురారం.ప్రభాతవార్త:

అసంబద్ధమైన హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటి అమలులో విఫలమై ప్రతిపక్షాలపై చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని, దీంతో మళ్ళీ కెసిఆర్ పాలనే రావాలని కోరుకుంటున్నారని సాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ అన్నారు. సోమవారం స్థానికంగా నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకులసమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినప్పటికీ ఇచ్చిన హామీల అమలులో విఫలమవటమే కాకుండా పథకాలను అమలు చేయలేక పోయిందన్నారు. 6 గ్యారంటీలో అమలులో విఫలం, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, ప్రతిపక్షాలపై తప్పుడు ప్రచారం మానుకొని ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజల కోసం వినియోగించి సుపరిపాలన అందించాలన్నారు. హామీల అమలు కొరకు బారాస శ్రేణులు ప్రజల తరపున పోరాడాలన్నారు. ఈ సమావేశంలో బారాస మండల మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, కామర్ల జానయ్య, గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జంగిలి శ్రీనివాస్ యాదవ్, దైద రవి తదితరులున్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



మిర్యాలగూడ, జూలై 7 ప్రభాతవార్త

ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య అన్నారు. సోమవారం స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కమిటి సభ్యుడు పిల్లుట్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మోడి విధానాలకు వ్యతిరేకంగా పోరాడే సంఘాలకు మా మద్దతుఅని చెప్పిన రేవంత్‌రెడ్డి 8గంటల పని దినాన్ని 10గంటలుగా మారుస్తామని ప్రకటించడం సరైంది కాదన్నారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సుకన్య, రమేష్, బిక్షం, హన్మంతు,,రంగానాయక్, సీతారాములు, పూలమ్మ, ఖాజామోహినోద్దీన్, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు అండగా ఉంటా

మిర్యాలగూడ. జూలై 7 ప్రభాతవార్త:

మిర్యాలగూడ నియోజకవర్గం తలమానికంగా నిలిచిన యాదాద్రి పవర్ ప్లాంట్ లో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు వారికి అన్ని విధాలా అండగా ఉంటానని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు, బారాస నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గం లోని దామరచర్ల మండలంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో భూములు కోల్పోయిన రైతులతో మాజీ ఎంపీటీసీ రాయికింది సైదులు సమక్షంలో సమావేశమయ్యారు. ఇచ్చిన హామీల అమల్లో భాగంగా ప్లాంట్ నిర్మాణం పూర్తయినప్పటికీ వీర్లపాలెం,తాళ్ల వీరప్పగూడెం ల తో పాటు పరిసర గ్రామాలలో భూములు కోల్పోయిన బాధిత రైతులకు పరిహారం చెల్లింపు మాత్రమే జరిగిందని వారి కుటుంబాల్లో ఇప్పటికీ కొంతమందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు దక్కలేదన్నారు. ప్లాంట్ నిర్మాణంలో పూర్తిగా భూములు ఇల్లు కోల్పోయిన ఒక గ్రామ పంచాయతీని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద శాంతినగర్ గ్రామంలో వారికి ఇళ్ల నిర్మాణం చేపట్టి ఇచ్చినట్లు తెలిపారు. తామిచ్చిన హామీ అమలులో భాగంగా భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు ఉద్యోగ,ఉపాధి అవకాశాల కల్పనలో ఈ ప్రాంత రైతులతో కలిసి అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భ ట్టి విక్రమార్కను కలిసి రైతులకు న్యాయం చేసేలా రైతుల పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎండి యూసుఫ్,హాతీ రాం నాయక్, సైదులు రెడ్డి, సోము సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు,సత్యనారాయణ నరసయ్య , సైద య్య, గోవింద్, హనీమి రెడ్డి, లింగారెడ్డి, బాలునాయక్, రైతులు,బారాస నాయకులు, కార్యకర్తలు తదితరులు న్నారు.



# రెబీస్ వ్యాధి నివారణకు ఉచిత టీకాలు

మాడుగులపల్లి, జూలై 07ప్రభాతవార్త

2025 ప్రపంచ జూనోటిక్ దినోత్సవం సందర్భంగా మండల పశు వైద్యశాల లో, మంగళవారం నాడు పెంపుడు శునకాలకు, పిల్లులకు ఉచితంగా,రేబీస్ నివారణ టీకాలు (ఏఆర్వి )వేయడం జరుగుతుందని, మండల పశువైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ తెలిపారు. కుక్కల ద్వారా రేబిస్ వ్యాధి వస్తుందని, నివారణకు టీకా ఒక్కటే మార్గమని కావున రైతులు, మండల ప్రజలుఈ అవకాశాన్ని సద్వినియోగించు కోవాలని ప్రకటనలో తెలిపారు.




# పేద విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ



హుజూర్‌నగర్ రూరల్,జూలై 07,ప్రభాతవార్త: మండలం పరిధిలోని వేపలసింగారం గ్రామ మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి దంపతులు గ్రామంలోని ఆర్సిఎం పాఠశాలలోని పేద విద్యార్థినీ విద్యార్థులకు 20 సైకిళ్ళు పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. సోమవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రములో మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి. ఆర్‌సిఎమ్ చర్చి పాదర్ అల్లం బాలరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషల చేతుల మీదుగా విద్యార్థులకు సైకిళ్ళను అందించారు. దూర ప్రాంతం నుంచి నిత్యంనడిచి రావటం తన దృష్టికి వచ్చిందని దీంతో నిత్యం చేపడుతున్న సేవాకార్యక్రమాల్లో భాగంగా ఈ సహాయాన్ని అందించినట్లు మాజీ సర్పంచ్ అన్నెం శిరీషా కొండారెడ్డి లు తెలిపారు. తన తండ్రి వెంకట్‌రెడ్డి పేరు మీద గ్రామంలో జబ్బు పడిన ప్రజలకు వేగంగా వైద్యసేవలు అందేందుకు ఉచిత అంబులెన్స్,గ్రామ ప్రజలు దాహార్తి తీర్చడానికి వాటర్ ట్యాంకర్లు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు . ఇక ముందు కూడా వెంకట్‌రెడ్డి ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెక్కల శంభిరెడ్డి,కుందురు కోటిరెడ్డి,సాముల హరిలీల,నందిరెడ్డి సైదిరెడ్డి,నాగిరెడ్డి జోజిరెడ్డి, కుందూరు శ్రీనివాసరెడ్డి, ఓబుల్‌రెడ్డి,కర్నాటి శ్రీనివాస రెడ్డి,పెద్దారపు శంకర్,చడపంపు వెంకటేశ్వర్లు,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త



## నిజాముద్దీన్ మృతి రాజకీయాలకు తీరని లోటు

హుజూర్‌నగర్ రూరల్,జూలై 07,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండి నిజాముద్దీన్ మృతి రాజకీయాలకు తీరని లోటు అని సిపిఎంపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.ఇటీవల హుజూర్‌నగర్ మండలం లింగగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి నిజాముద్దీన్ ఆకస్మికంగా మరణించటంతో సోమవారం నిజాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు.కుటుంబీకులను ఆయన ఓదార్చి ధైర్యం చెప్పారు.ఈ సంధర్భంగా జూలకంటి మాట్లాడుతూ నిజాం సర్పంచ్ గా, భార్య జడ్పీటీసీ గా మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. నిజాం ఆకస్మిక మరణం ఈ ప్రాంత రాజకీయాలకు తీరనిలోటని అన్నారు.నివాళులు అర్పించిన వారిలో జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి,దుగ్గి బ్రహ్మం,వట్టేపు సైదులు,మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, వెల్లంశెట్టి వీరస్వామి,శీలం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి



నేరేడుచర్ల జులై 7 ప్రభాతవార్త శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాల పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వంరద్దుచేసి అమలకు ప్రయత్నిస్తున్ననాలుగు లేబర్ కోడ్ ల ను వెంటనే రద్దు చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయం జరిగిన అల్ ట్రేడ్ యూనియన్ నాయకులు ఈనెల 9న నిర్వహించే దేశవ్యాప్త కార్మిక సమ్మె విజయవంతం కోసం నిర్వహించినరౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూసమ్మెలో సిఐటియు ఏఐటీయూసీ ఐఎన్టీయూసీ హెచ్ ఎం ఎస్ టియుసిఐ ఐఎఫ్టియు టిఎన్టియుసి బిఆర్టియు ఏ ఐ యు టి యు సి, యూనియన్లు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు,అసంఘటిత రంగ కార్మికులు కాంట్రాక్టు కార్మికులు స్కీం కార్మికులతో సహా కార్మికులందరికీ జాతీయస్థాయిలో కనీస వేతనం 26000గా నిర్ణయించాలని కాంట్రాక్టు కార్మికులకు సమానమైన పనికి సమాన వేతనం అమలు చేయాలని, పని హక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించాలని,ధరల పెరుగుదలను నియంత్రించి ఆహారం మందులు వ్యవసాయ పనిముట్లు ఎరువులు యంత్రాల వంటి ముఖ్యమైన వస్తువులపై జిఎస్ టి తొలగించాలని పెట్రోలియం ఉత్పత్తులు వంటగ్యాస్ పై సెంట్రల్ ఎక్సైజ్ పన్నును తగ్గించాలని ఆహార భద్రత చట్టానికి హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి నీల రామ్మూర్తి సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ధూళిపాల ధనుంజయ నాయుడు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకుడు వాసా పల్లయ్య టిడిపి మండల అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య కె.వి పిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ సిపిఐ నాయకులు రావుల సత్యం చిలక రాజు శ్రీను కృష్ణవేణి సిపిఐ నాయకురాలు ఏ లక్ష్మి త్ర సయ్యద్ హుస్సేన్ అంబటి బిక్షం భాస్కర్ చందమల్ల నవీన్ బి సంతోష్ తదితరులు

# రైతాంగ సమస్యలపై ఏఐకేఎఫ్ ధర్నా



నేరేడుచర్ల జులై 7 ప్రభాతవార్త రైతాంగ సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత రైతు సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారంనేరేడుచర్ల తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా అఖిలభారత రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాకాల వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతులు విత్తనాలు నాటుతున్నప్పటికీ రైతులకు కావాల్సిన ఎరువులు విత్తనాలు పరికరాలు రుణాలు సరైన రీతిలో అందుబాటులో లేవన్నారు, ప్రభుత్వం గత ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని రైతుకు ప్రకటించిన సమగ్ర వ్యవసాయ రుణ ప్రణాళిక పూర్తిస్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదని అన్నారు, కౌలు రైతులను గుర్తించి వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌవులు రైతులకు పంట రుణాలు రైతు భరోసా రైతు బీమా వర్తింప చేయాలని కోరారు, ప్రతి గ్రామానికి ఒక వ్యవసాయ అధికారులు నియమించాలని పోడు భూములు సాగు చేసుకుంటున్నా రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రైతు బీమా వెంటనే ఇవ్వాలని 50 సంవత్సరాలు పైబడిన రైతులకు ప్రతినెల 5000 పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినారు ఈ కార్యక్రమంలో ఏఐ ఎఫ్ డి డబ్ల్యు కేంద్ర కమిటీ సభ్యురాలు వస్కుల సైదమ్మ అఖిల భారత రైతు సమాఖ్య మండల నాయకులు కస్తాల సందీప్ అమరవరపు బాబు గోపాల్ దాస్ వినయ్ గోపాల్ దాస్ ఇమ్మానుయేల్ మోనిక కొండేటి చరణ్ తదితరులు పాల్గొన్నారు

## నల్లా కలెక్షన్ ల అన్ లైన్ పై అవగాహన

నేరేడుచర్ల జులై 7 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీ లో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం 35 వ రోజునల్లా కనెక్షన్ లపై అవగాహన కల్పించారు,పురపాలక సంఘం పరిధిలోని 15వ వార్డులోని ఆటోనగర్ లో డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు,మురుగు కాల్వలు పూడికలు తీయించారు, పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాల ఏర్పాటు విధి వ్యాపారులు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పిలు సర్వే నిర్వహించారు. పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు,ఈ కార్యక్రమంలో ఆర్ ఓ జి. శ్రీనివాస రావు , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘంసభ్యులు, వార్డ్ ప్రజలు తదితరులు

# రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలి



హుజూర్ నగర్ టౌన్, ప్రభాత వార్త: వానాకాలం ఖరఫ్ సీజన్ లో రైతులకు ఎరువుల కొరత ప్రభుత్వం, వ్యవసా య అధికారులు చర్యలు తీసుకోవా లని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయం అనుమాల లింగయ్య భవన్ లో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమా వేశంలో అయన మాట్లాడుతూ వ్యాపారస్తులు, ఎరు వుల డీలర్స్ రైతులకు అందించాల్సిన యూరియాను, బ్లాక్ మార్కెట్ కు తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. కోదాడ వంటి పట్టణాలలో కొంత మంది వ్యాపార స్తులు సిండికేట్ గా ఏర్పడి యూరియా ను అమ్మమంటూ తీర్మానాలు చేసు కొని పత్రికా ప్రకటన లు ఇవ్వటం వ్యవ సాయ అధికారుల నియంత్రణ ఏమా త్రం ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నా రు. ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణలో కి తీసుకొని రాబోయే రోజు ల్లో రైతులకు యూరియా కొరత రా కుండా అలాగే అధిక ధరలకు అమ్మ కుండా చూడాలని కోరారు. నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రయాలు జరగకుండా వ్యవసాయ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నా రు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాము లు, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండు వెంకటేశ్వర్లు, దేవరం మల్లేశ్వరి, జిల్లా కౌన్సిల్ సభ్యులు యల్లావుల రమేష్, జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారా యణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవం

నేరేడుచర్ల జులై 7 ప్రభాతవార్త



పట్టణ పరిధిలోని శివాజీ నగర్ లో ఎమ్ ఆర్ పి ఎస్ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు. ఎం ఆర్ పి ఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఎమ్ ఆర్ పి ఎస్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఇంజమూరి శ్రీకాంత్ జెండా ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి మొక్కలు నాటారు ,ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు పాలకవీడు మండల ఇన్చార్జి ఇంజమూరి మల్లయ్య రాష్ట్ర నాయకులు ఎడవెల్లి చంద్రయ్య ఇంజమూరు రాములు టిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ ఇంజమూరి రాములు, జానపద సామ్రాట్ అవార్డు గ్రహీత డప్పు సతీష్ ఎమ్ ఆర్ పి ఎస్ మండల ఉపాధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శి ఇంజమూరి వెంకన్న బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంజమూరి రాజేష్ అధికార ప్రతినిధి శంకర్ ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు ఉపేందర్ మాదిగ, పోతుగంటి మధు, ఇంజమూరి అశోక్, వెంకన్న, నందిపాటి తిరుపతయ్య ఇంజమూరి ప్రవీణ్, కరుణాకర్,ఇంజమూరి కళావతి, ధనలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షుడుని కలిసిన బిజెపి నేతలు

నేరేడుచర్ల జూలై 7 ప్రభాతవార్త

రాష్ట్ర బిజెపి అధ్యక్షుడి గా ఎన్నికైన నారపరాజు రామ చందర్ రావు ను సోమవారం హైదరాబాదులో రాష్ట్ర బిజెపి నాయకుడు మాజీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో నేరేడుచర్ల బిజెపి నేతలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు,రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన వారిలో రాష్ట్ర బిజెపి కౌన్సిలర్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు జిల్లా కౌన్సిలర్ మెంబర్ సత్యనారాయణ రెడ్డి విజయ్ కుమార్ నేరేడుచర్ల మండలం పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి వీరబాబుతదితరులు ఉన్నారు



# రైతులకు భరోసా ఇవ్వండి: బిజెపి



***యాదగిరిగుట్ట జూలై 07 ప్రభాత వార్త***

యాదగిరిగుట్ట పట్టణంలో తహసీల్దార్ గణేష్ నాయక్ కు బిజెపి ఆధ్వర్యంలో రైతు సమస్యల పై వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్,మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ పేరుతో రైతులను వచ్చింది తప్ప వాళ్లకి ఇలాంటి మేలు చేయలేదు రుణమాఫీ చేస్తానని చేయకుండా రైతులను బ్యాంకులో చుట్టూ తిప్పుతున్నారు రైతు భరోసా కూడా చాలామందికి పడలేదు ఎకరం భూమి ఉంటే రెండు గుంటలకు మాత్రమే రైతు భరోసా అందింది కౌలు రైతులకు సహాయం ఇంతవరకు అందలేదు సన్నాలకు ఇస్తానన్న బోనస్సు లేదు యూరియా కేంద్రం అందిస్తున్న కూడా సరిగా పంపిణీ చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారు చెప్పుకునేలేక చాలామంది పంటలు వేయకుండా ఉన్న పరిస్థిత కనిపిస్తుంది అని ఈ సందర్భంగా పేర్కొన్నారు హంగు ఆర్భాటాలకే తప్ప రైతులకు మేలు చేసింది ఏమీ లేదు రైతు బీమా కూడా ఈ ప్రభుత్వం ఎల్ఐసి కి డబ్బులు చెల్లించడం లేదు వీటి మీద స్థానిక తహసీల్దార్ గణేష్ కు భాజపా ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాదురి అచ్చయ్య జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు కిషన్ నాయక్ బిజెపి మండల మాజీ అధ్యక్షులు గుంటిపల్లి సత్యం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్ గౌడ్, దేవరకొండ నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి జెల్లబాంచందర్ ,మందోజి నరేష్ కార్యదర్శులు సుంచు శ్రావణ్, దొమ్మాట ప్రభాకర్ పలుగుల సురేష్ ఆవుల సత్యనారాయణ ఆలేటి కర్ణ కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజిరెడ్డి జిల్లా కౌన్సిల్ నెంబర్ మహేష్ గౌడ్ ,ఉపాధ్యక్షులు ఏలూరి సత్యనారాయణ, కొత్తపల్లి రమేష్, దొమ్మాట నరేష్,వాల్మీకి అజయ్ సుదగాని శివ బండకింది సాయి ప్రవీణ్ ,చింతల శ్యామ్, భాను కళ్యాణ్ , నాగేందర్, శ్రీనాథ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విప్ చిత్రపటానికి క్షీరాభిషేకం



***...ఆలేరు జులై 7 ప్రభాతవార్త***

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ఆలేరు నియోజకవర్గం ప్రజల, రైతుల సమస్యలను పరిష్కారించడంలో ముందుంటానని మరోసారి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తన మార్కును చాటుకున్నారు. ఇటీవల ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామంలో తాతల ముత్తాతల నుండి బహదూర్ పేట నుండి చిన్న కందుకూరు వెళ్లే బాటను కొందరు రైతులు కబ్జా చేసి, ఫెన్సింగ్ చేయడంతో కబ్జాదారునికి రైతులకు, అఖిలపక్షం నాయకులు పోలీస్ స్టేషన్లో, తహసీల్దార్ కార్యాలయం లో ఫిర్యాదులు చేసుకున్న సంఘటనను బహదూర్ పేటలో జరిగింది. ఈ విషయం పై అఖిలపక్ష నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఆదివారం ఉదయం మార్నింగ్ వాక్ కార్యక్రమంలో కబ్జా చేసిన బాటను స్థలాన్ని పరిశీలించి పెద్ద ఎత్తున రైతులు వెళ్లే బాటను కబ్జాకు గురి చేస్తే బాగుండదని, నీకు న సొంత డబ్బులతో నష్టపరిహారం అందజేస్తానని హామీ ఇవ్వడంతో ఫన్సింగ్ తొలగించారు, ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు, గ్రామ ప్రజలు రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులతో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి వెంటనే సిసి రోడ్డు నిర్మాణం పనులను చేపిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కు రైతులు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, వస్పరి స్వామి, కుండే సంపత్, అంగడి ఆంజనేయులు, వట్టిపల్లి లక్ష్మణ్,కుళ్ళ నర్సింహులు, సిద్దులు, రైతులు బండ్రు రాజమల్లయ్య,చిన్నం సిద్ది మల్లయ్య, ఖమ్మం పల్లి శివకుమార్, గజరాజు ప్రకాష్, రాజేష్, భాస్కర్, దొంతుల సరేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.




## సత్తయ్య కు సన్మానం.

***....ఆలేరు జులై 7 ప్రభాతవార్త***



మోటకొండూరు మండల కేంద్రంలో బహదూర్ పేట గ్రామ నికి చెందిన కర్రే సత్తయ్య స్వరూప విద్యుత్ లైన్మెన్ విధులు నుండి ఇటీవల పదవి విరమణ పొందడం తో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆదివారం మార్నింగ్ వాకింగ్, బహదూర్ పేట కు హాజరై సందర్భంగా వారి నివాసంలో దంపతులను శాలువా తో ఘనం గా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.అయన చేసిన సేవలు కొనియాడారు.సత్తయ్య క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా మెలిగి అందరి మనసులో పొందార ని అన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవీ విరమణ పొందుతారని,వారి బావి జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం కుమారుడు కర్రే జగన్, మంజుల, కూతురు జెట్టా లావణ్య, అల్లుడు బాలస్వామి,వట్టిపల్లి లక్ష్మణ్, కర్రే యాదగిరి,వినయ్, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం గుర్తింపు కార్డుల పంపిణీ



***రాజాపేట, జూలై 7 ప్రభాతవార్త***

రాజపేట శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందంకు రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు గుర్తింపు కార్డులను అందజేశారు. ప్రతి శనివారం ఆలయంలో సహస్ర నామార్చనలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు గత రెండు సంవత్సరాల కాలం నుండి నిర్వహిస్తున్న సందర్భంగా శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ సత్కరించడంతోపాటు గుర్తింపు కార్డులు అందజేసి సహస్రనామార్చన కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగించాలని ఆలయ నిర్వాహకులు కోరారు. శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం సభ్యులు ప్రతి వారం చేపడుతున్న సహస్ర నామార్చనలతో ఆలయానికి మరింత గుర్తింపు మహిమ చేకూరిందని నిర్వాహకులు చెప్పారు.ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం రాపాక భాగ్యలక్ష్మి ౖ, బిర్రు భాగ్యలక్షి ౖ, నాల్ల పద్మ, ఉప్పల స్వప్న, భోగ లత, చామకూర అరుణ, పెంట రజిత, వైష్ణవి, రజిత, పరమేశ్వరి, బిర్రు భావన, గాయత్రి, మిట్టపల్లి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## పశు గ్రాస వారోత్సవాలు ప్రారంభం

***రాజాపేట, జులై 7 ప్రభాతవార్త***

పశు గ్రాస వారోత్సవాలు సోమవారం నుండి రాజపేట మండలంలో ప్రారంభమయ్యాయి. జులై ఏడవ తేదీ నుండి 14 వరకు జరుగుతాయని పశు వైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో పలు కార్యక్రమాలు ఏర్పాటు చేయబడతాయని, రాజపేట మండలం బేగంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో పశుగ్రాస వారోత్సవాలు ప్రారంభించి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. .మొదట పశు గ్రాస వారోత్సవాలు ప్రతిజ్ఞ రైతులతో చేపట్టారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం. చంద్రారెడ్డి మాట్లాడుతూ పశుగ్రాసాలు పెంచటం వలన కలిగే లాభాలు, అదేవిధంగా పశువుల యొక్క ఆరోగ్యం, పశువుల యొక్క పునరుత్పత్తి పాల ఉత్పత్తి పాలలో వెన్న శాతం ఏ విధంగా పెరుగుతుందో రైతు సోదరులందరికీ వివరించారు. అదేవిధంగా పప్పు జాతి పశుగ్రాసాలు వాడుతూ దాన ఖర్చును ఏ విధంగా తగ్గించుకోవాలి, పప్పు జాతి పశుగ్రాసాలను ఎంత పరిమాణంలో ప్రతి పశువుకు వాడాలని రైతులకు వివరించారు. ఈ సమావేశంలో స్థానిక మదర్ డైరీ పాల సొసైటీ చైర్మన్ లు నీల బిక్షపతి, పేట రమేష్, రాజపేట మిల్క్ చిలింగ్ సెంటర్ మేనేజర్ శేఖర్, మదర్ డైరీ పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు .

## అఖండ అన్న ప్రసాద వితరణలో భక్త బృందం

***రాజాపేట, జులై 7 ప్రభాతవార్త***

శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందం, శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు భక్తులు సోమవారం మరుకు ఆశ్రమంలో జరిగిన ఆశాడి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక వాహనాలలో భావనందాపురంలోని శ్రీ పాండురంగ ఆశ్రమం కు బయలుదేరి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మూడు రోజులపాటు జరిగిన 94వ ఆశాడి ఉత్సవాల్లో ముగింపు రోజు అఖండ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని సేవలందించారు. శ్రీ బావా నంద స్వామి వారి ఆశీస్సులతో అదరాశి పల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో బక్తులు తరలి వెళ్లారు. మొదటగా శ్రీ స్వామివారి ఆలయాన్ని దర్శించుకున్నారు. భజన కార్యక్రమంలో పాల్గొని సాదా మంటపంలోని అన్న పూజలో పాల్గొని అఖండ అన్న ప్రసాద వితరణ సేవ చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు జగదాంబ, నంగునూరు రాజు, రితిక, ప్రణవి, ఆడెపు శేఖర్ దంపతులు, ఉప్పల స్వప్న, బిర్రు లక్షి ౖ, బిర్రు శ్రీనివాసులు, గాయత్రి, భావన, మహేశ్వరి, పెంట రజిత, చామకూర అరుణ,, పుష్ప తదితరులున్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భ దినోత్సవ వేడుకలు

***...ఆలేరు జులై 7 ప్రభాతవార్త***

ఆలేరు మండలం శారజీపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భ దినోత్సవ వేడుకలు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు చందుపల్లి రాం నరసయ్య ఎమ్మార్పీఎస్ జండా ఆవిష్కరించారు.కెక్ కట్ చెశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశం కు ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి యాదాద్రి జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ హాజరై ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.ఈ గ్రామాల్లో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేదలందరూ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తారని రాజ్యాధికారానికి శ్రీకారం చుడతారని ఆశిస్తూ ఈ రాష్ట్రంలో పేదల పక్షాన మాట్లాడే ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి యాదాద్రి జిల్లా కో ఇన్చార్జ్ దుప్పల్లి అనిల్ కుమార్, ఎం.ఎస్. పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి, ఎమ్మార్పీ మాజి జాతీయ ప్రధానకార్యదర్శి కందుల శంకర్, ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు చిలుకు స్వామి, ఏ ఎం సీ మార్కెట్ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య,, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కంతిమహేందర్, పుట్టల కిష్టయ్య, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కంటి సాయి, జేరుపోతుల పవన్, కాంతి రాజు, పుట్టల పెంటయ్య ,చిలుక పార్వతమ్మ, మాది పుట్టల లక్షీ ౖనరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల నాయకత్వంలో వేగంగా అభివృద్ధి



***రాజాపేట జూలై 7 ప్రభాతవార్త***

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో రాజపేట మండలం తో పాటు ఆలేరు నియోజకవర్గం వేగంగా అభివృద్ధి జరుగుతుందని రాజపేట మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడిశెట్టి సురేష్ అన్నారు. సోమవారం ఆయన రాజపేట విలేకరులతో మాట్లాడారు. అన్ని రంగాలలో అభివృద్ధి జరగడంతో విపక్షాల సైతం బీర్ల ఐలయ్యను అభినందిస్తున్నారని ఆయన అన్నారు. సమస్యల పట్ల వెంటనే స్పందించి వాటి పరిష్కారాన్ని వేగంగా చేపట్టి ప్రజల మనిషిగా బీర్ల ఐలయ్య పేరు తెచ్చుకున్నారని చెప్పారు. పార్టీలకతీతంగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్న ఏకైక ఎమ్మెల్యేగా ఆలేరు చరిత్రలో ఆయన నిలిచిపోనున్నారని మేడిశెట్టి సురేష్ చెప్పారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు బీర్ల ఐలయ్య నిత్యం ప్రజలలో ఉండడంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించనున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు

## చల్లూరు లో మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

***రాజాపేట జూలై 7 ప్రభాతవార్త***

చల్లూరు గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. గ్రామంలో ఉన్న రెండు పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

***సేతుర్కపల్లి ,జూలై 7 ప్రభాతవార్త***

మాదాపూర్ గ్రామానికి చెందిన మైలారం యాదమ్మ జాలిగాం కనకరాజు ఇటీవల మరణించడంతో రెండు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 5,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని మన క్రషర్ యజమాని సత్తిరెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు.

సూర్యాపేట

# రైతులు ముందస్తు యూరియా కొనుగోలు చేయరాదు

### వ్యవసాయ అధికారి డి. వెంకటేశ్వర్లు.

చివ్వేంల జూలై 07 ప్రభాతవార్త: మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో యూరియా లభ్యత మరియు రైతులకు సరఫరా గురించి మండల వ్యవసాయ అధికారి డి. వెంకటేశ్వర్లు తనిఖీ చేయటం జరిగినది. ఈరోజు చివ్వేంల పి . ఏ . సి.యస్ కి 20 యూరియా, తిరుమలగిరి పి . ఏ.సి.యస్ కి 20 యూరియా రావటం జరిగినది, మరియు వి కే పహాడ్, చందుపట్ల పి . ఏ. సి.యస్ లలో రైతులకు అందుబాటులో తగినంత యూరియా ఉందని తెలియపరచటం జరుగుతుంది. ఈరోజు నాటికి మండలంలో సొసైటీ ,డీలర్లు వద్ద కలిపి 142 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు ఇప్పుడే వరి సాగు, విత్తనాలు వేస్తున్నందున ముందస్తుగా యూరియా కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు .జిల్లా వ్యాప్తంగా రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని ఈ విషయంలో రైతులు ఎవరు అధైర్య పడుద్దని తెలిపారు. ఈ వానాకాలం సీజన్ అక్టోబర్ మాసం



వరకు ఆ దశలవారీగా యూరియా సరఫరా చేస్తామని తెలిపారు, కావున రైతులు ముందస్తుగా యూరియా కొనుగోలు చేయకుండా అవసరమైన మేరకే మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సిబ్బంది మహేందర్, మహేష్ పాల్గొన్నారు.

## మాదిగలు ఐకమత్యంగా కలిసి పనిచేయాలి

సూర్యాపేట టౌన్, జూలై 07, ప్రభాతవార్త

:ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో గత 30 ఏళ్లుగా చేసిన పోరాటాలు ఉద్యమాలు, అమరుల త్యాగాల మూలంగా ఎబిసి వర్గీకరణ సాధించామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మాదిగలకు ఏబీసీ వర్గీకరణ చేయడం హర్షణీయమని అన్నారు. ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ వద్ద ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏ బి సి డి వర్గీకరణ ద్వారా రాజకీయంగా, ఉద్యోగ పరంగా, విద్యాపరంగా జనాభా ప్రాతిపదికను మాదిగలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. 30 ఏళ్ల పోరాటంలో మాదిగలు అనేక రకాలుగా ఉద్యమాలు చేశారని, అందరూ



ఐకమత్యంతో కలిసి పోరాటం చేయడం ద్వారానే ఏబీసీ వర్గీకరణ సాధించడం జరిగిందని ఇలాగే భవిష్యత్తులో కూడా అందరూ ఐక్యంగా ఉండి మాదిగల హక్కుల సాధన కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య, నియోజకవర్గం ఇంఛార్జ్ చింత సైదులు, మొండికత్తి లింగయ్య, బొడ్డ పరశురాం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు,, గుడిపూరి ఉపేందర్, పడిదల శ్రవణ్, వెంకటేష్, బొజ్జ నాని, వల్దాసు సాయి, సాగంటి మురారి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు కిశోర్ కుమార్ పరామర్శ

తుంగతుర్తి. జూలై 7. ప్రభాతవార్త



_మండలంలో వివిధ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను సోమవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ పరామర్శించారు. మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కుటుంబాలకు చెందిన పరాల ముత్తయ్య, కాట్ల ఉపేందర్ కుటుంబాలను, వెంపటి గ్రామ మాజీ సర్పంచ్ తునికి సాయిలు గౌడ్ సతీమణి తునికి లక్ష్మమ్మ, మానాపురం బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బానోతు సుధాకర్, రావులపల్లి మాజీ వార్డు మెంబర్ చింతకుంట్ల వీరన్న కుటుంబాలను పరామర్శించి అన్ని కుటుంబాలకు అండగా ఉంటానని, భవిష్యత్ లో అందరికి మంచిరోజులు వస్తాయని భరోసా నింపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్, జిల్లా నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, గుండగాని రాములు గౌడ్, మట్టపల్లి శ్రీశైలం యాదవ్, కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, దొంగరి శ్రీనివాస్, బెడిద రాములు, లాకావత్ దశరథ, కొండగడుపుల నాగయ్య, గాజుల యాదగిరి, ప్రవీణ్, శేఖర్, దాసు, మట్టపల్లి వెంకట్, గోపగాని రమేష్, తడకమళ్ల రవికుమార్, గోపగాని శ్రీనివాస్, గోపగాని వెంకన్న, పూర్ణ నాయక్, విజయ్ నాయక్, లాకావత్ శ్రీను నాయక్, చింతకుంట్ల మనోజ్, సురేష్, బొజ్జ సాయికిరణ్, వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 95 ధరఖాస్తులు సి యం పర్యటనకి ఏర్పాట్లు చేయాలి

సూర్యాపేట జూలై 07 ప్రభాతవార్త:

నూతన రేషన్ కార్డులు ప్రారంభించుటకి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఏప్రియల్ 14 న తిరుమలగిరి కి విచేస్తున్న సందర్భంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ పవార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సి యం పర్యటనకి సంబంధించి అధికారులకి కేటాయించిన భాద్యతలు సక్రమంగా నిర్వహించి సి యం పర్యటనని విజయవంతం చేయాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యటించి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి, వేగవంతంగా అర్జీదారులకి సరియైన సమాధానం ఇవ్వాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులలో భూ సమస్యల పై 47, ఎంపిడిఓ లకి 13, డి పి ఓ 10, శాఖలకు సంబందించినవి 25 మొత్తం 95 మొత్తం ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబందిత అధికారులకి పంపించటం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, డి పి ఓ యాదగిరి, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డి ఈ ఓ అశోక్, సి పి ఓ కిషన్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస నాయక్, జగదీశ్వర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గ అగ్రోటెక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట టౌన్, జూలై 07, ప్రభాతవార్త:

హార్వేస్టర్స్ నడిపే రైతులకు దూరభారంతో పాటు ఆర్థికభారాన్ని తగ్గించేందుకై సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గ అగ్రోటెక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు మామిడి దుర్గాప్రసాద్ అన్నారు. లోయల్, కుబేట, గ్యామ్ కంపెనీలకు చెందిన హార్వేస్టర్ స్పేర్ పార్ట్సు తమ దుకాణం కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుందన్నారు. హార్వేస్టర్లు నడిపే రైతులు చిన్న చిన్న వస్తువులకు దూర ప్రాంతాలైన చిట్యాల, చౌటుప్పల్, హైద్రాబాద్ వంటి ప్రాంతాలకు వెళుతున్నారని అన్నారు. వారికి దూరభారంతో పాటు ఆర్థికభారం తగ్గించి హార్వేస్టర్ రంగంలో ఐదేళ్ల అనుభవంతో నాణ్యమైన వస్తువులను తాము అందించనున్నామని తెలిపారు. సూర్యాపేట జిల్లా ప్రజలు తమ సేవలను సద్వినియోగం చేసుకొని శ్రీ దుర్గా ఆగ్రోటెక్సు ఆధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొంతగాని జానయ్య, సరళ, మండాది శ్రీనివాస్, జ్యోతి తదితరులు ఉన్నారు.



## వినియోగదారుల మన్ననలు పొందాలి

సూర్యాపేట టౌన్, జూలై 07, ప్రభాతవార్త:



నాణ్యమైన వస్త్రాలను అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని పాస్టర్ ఎలీషా బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ జ్యోతిరావు పూలే విగ్రహం ఎదురుగా నిర్వాహకులు అబ్దుల్, ఆరెంపుల శశి కుమార్ ల ఆధ్వర్యంలో ఫస్ట్ లుక్ మెయిన్స్ ఫ్యాషన్ క్లబ్ సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన నాణ్యతమైన మన్నికతో కూడిన వస్త్రాలను వినియోగదాలకు విక్రయిస్తూ వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షి ంచారు. నిర్వాకులు మాట్లాడుతూ తమ వద్ద అన్ని రకాల జీన్స్ ప్యాంట్లు, ఫార్మా షర్ట్స్, టీషర్ట్స్, స్పెషల్ ఆఫర్లు తో సరసమైన ధరలకు లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఖాసీం, రషీద్, అజార్, జోసెఫ్, ఆకుల, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం.

తిరుమలగిరి జూలై 07 ప్రభాతవార్త



మాదిగ జాతి అస్తిత్వం ఆత్మగౌరవం తో పాటుఅనేక కుల ఉద్యమాలకు పురుడు పోసిన ఉద్యమమే ఎమ్మార్పీఎస్.నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1994 జులై 7 తేదీన ప్రకాశం జిల్లా ఈదుమూడి అనే గ్రామంలో ఏర్పడి నేటికి సరిగ్గా 31 సంవత్సరాలు.రాజ్యాంగ ఫలాలు రిజర్వేషన్లు ఎస్సీ లో ఉన్న అన్ని ఉపకులాలకు సమాన పంపిణీ సామాజిక న్యాయం జరగాలని జనాభా నిష్పత్తి ప్రకారంగా రిజర్వేషన్ల వర్గీకరణ జరగాలని చేసిన పోరాటం విజయం సాధించిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని క్రాస్ రోడ్ లో ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మున్సిపాలిటీ ఇన్చార్జి కందుకూరి మహేష్ మాదిగ మాదిగ గారు జెండా ఆవిష్కరణ చేశారు. మరియు సమాజంలో అన్ని వర్గాలైన వృద్ధుల వితంతుల వికలాంగుల పెన్షన్ల కోసం మరియు గుండె జబ్బు చిన్నారుల కోసం చేసిన ఉద్యమ పోరాటమే ఆరోగ్యశ్రీ కార్డుగా మారిందని ఎస్సీ ఎస్టీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అత్యాచారక నిరోధక చట్టం తదితర అంశాలపై రాజీలేని పోరాటం చేసి సాధించింది కేవలం మందకృష్ణ మాదిగని తెలిపారు.ఇక భవిష్యత్తులో సమాజంలో అన్ని వర్గాల పేద ప్రజల సంక్షేమం కోసం జరిగే పోరాటంలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో కందుకూరి నరసింహా నాయుడు కందుకూరి మల్లయ్య పానగంటి శ్రీనువాస్.ఎర్రబెల్లి వెంకన్న .జేరిపోతుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కంది స్పీడ్ విత్తనాలు పంపిణీ

తిరుమలగిరి జూలై 07 ప్రభాతవార్త.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయము లో కంది ( ఎలర్జీ 52 మరియు పి ఆర్ జి 176 )రకం పంట సాగు చేయు రైతులకు 4 కేజీ ల చిరు సంచులు ఎన్ ఎఫ్ ఎస్ ఎం పతకం కింద తుంగతుర్తి నియోజక వర్గం శాసన సభ్యులు మందల సామేలు సమక్షము ప్రారంభించడం పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవరావు ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న డివిజన్ వ్యవసాయ సంచాలకులు రమేష్ , మండల వ్యవసాయ అధికారులు, నాగేశ్వరరావు ఏఈఓ వెంకటరెడ్డి అధికారులు,మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ వేడుకలు

*తుంగతుర్తి. జులై 7. ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారంఘనంగా నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డా,, బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి తదనంతరం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జెండా ఆవిష్కరించారు. అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండగడుపుల శ్రీను మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు మిట్టగడుపుల పురుషోత్తం మాదిగ,మండల నాయకులు మిట్ట గడుపుల సతీష్ మాదిగ ,మాదిగ కళామండలి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్ ఎర్ర



అనుదీప్ మాదిగ, తుంగతుర్తి నియోజకవర్గం కళామండలి ఇన్చార్జ తడకమల్ల పరుశురాం, కళామండలి మండల ఇంచార్జ్ కొమ్ము అంజనేయులు, బొంకూరి నాగయ్య,కొండగడుపుల నవీన్,మరికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్పి లకు గౌరవ వేతనం పంపాలి

*తిరుమలగిరి జూలై 07 ప్రభాతవార్త*

ఆర్పి లకు గౌరవ వేతనం రూ 21000 అందించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆర్పీల యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు అన్నపర్తి రాణి అన్నారు.సోమవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామేలుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్పీలకు శ్రీనిధి నుండి పావలా వడ్డీ, వి ఎల్ ఆర్ నుండి వచ్చిన రూపాయలను 6000 జీతాలు అందిస్తున్నారని, ఇచ్చే జీతాలు కుటుంబ పోషణ గడవడం కష్టమవుతుందని అన్నారు. అన్ని రకాల ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా అన్ని మున్సిపల్ కేంద్రాల్లో నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాలకు తమ సేవలు అందిస్తున్నామని అన్నారు. ఈనెల 14న తిరుమలగిరి మండల కేంద్రంలో సీఎం సభ సందర్భంగా తమ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆర్పిలు పద్మ ,నాగమణి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు..

## రోడ్లు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.

### ప్రజల సౌకర్యార్థం రోడ్డు అక్రమణలు తొలగిస్తాంనరసింహ ఐపిఎస్, ఎస్పి

*సూర్యాపేట జూలై 07 ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలో ఖమ్మం అండర్ పాస్ వద్ద జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పోలీస్ సిబ్బందితో కలిసి రోడ్ ఆక్రమణలను పరిశీలించారు. స్థానికంగా ఉన్న వ్యాపారస్తులతో మాట్లాడి రోడ్డు ఆక్రమణల వల్ల తలెత్తే సమస్యలను అవగాహన కల్పించారు. రోడ్లు ఆక్రమించి నిర్వహిస్తున్న వ్యాపారాలను, బోర్డులను తొలగించాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రం వేగంగా అభివృద్ధి చెందుతుంది, ప్రజలు వారి అవసరాల నిమిత్తం జిల్లా కేంద్రానికి పెద్ద సంఖ్యలో వచ్చి పోతుంటారు, సూర్యాపేట కేంద్రంలో వాహనాల రద్దీ బాగా పెరుగుతున్నది దానికి అనుగుణంగా పోలీసుల వాహనాల రద్దీని పునరుద్ధరిస్తూ పని చేస్తున్నారు అని తెలిపారు. రోడ్లని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడం వల్ల వాహనదారులకు, సాధారణ ప్రజలకు, బాటసారులకు ఇబ్బందులు కలుగుతున్నాయి అన్నారు. దుకాణదారులు, వ్యాపారులు ఎవరు కూడా రోడ్లు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించకూడదని సూచించారు. రోడ్లు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, సంబంధిత మున్సిపాలిటి అధికారులతో కలిసి రోడ్డు ఆక్రమించిన వ్యాపారాలను తొలగిస్తామని దీనిపై జిల్లా కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపినారు. రోడ్లపై వ్యాపారాలు నిర్వహించడం వల్ల వాహనదారులు వారి వాహనాలను రోడ్డు మధ్యలో నిలిపివేస్తున్నారు అన్నారు. ప్రజల సౌకర్యార్థం రోడ్ల ఆక్రమణలను తొలగిస్తాం అన్నారు. వ్యాపారులు పోలీసు వారికి సహకరించాలని కోరారు, దుకాణాల వద్ద సి . సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*సూర్యాపేట టౌన్ జూలై 07, ప్రభాతవార్త:*



పట్టణంలోని మున్సిపాలిటీ వద్ద ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు వినయ్ మాదిగ అద్యక్షతన ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ చేతుల మీదుగా ఎమ్మార్పీఎస్జెండా ఆవిష్కరించారు.జెండా ఆవిష్కరణ అనంతరం ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ మరియు ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, మరియు ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జి పల్లెర్ల సుధాకర్ మాదిమాట్లాడుతూ మహా జననేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ స్థాపించిన ఎమ్మార్పీఎస్ పతాకంతోనే మాదిగ జాతికి ఆత్మగౌరవం, ఆస్తిత్వం, మాదిగ జాతి హక్కులు సాధించుకున్నామని,ఈ జెండాతోనే సమాజంలోని పేద వర్గాల పక్షాన ఉద్యమించి దేశంలో ఎవరూ చేయని పోరాటాలతో ఫలితాలు సాధించినమని ఈ జెండాతోనే జాతి మొత్తం ఏకీకరణ జరిగి మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ పురస్కారంతో మాదిగ జాతి ఎవరెస్టు శిఖరం అంత ఎత్తులో నిలిచిందని అన్నారు.ఈ 31 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో మాదిగల తో పాటు సమాజంలోని అన్ని పేద వర్గాల ప్రజల కొరకు గుండె జబ్బుల ఉద్యమం, వికలాంగుల పక్షాన, వితంతువుల పక్షాన, మహిళల పక్షాన, అనాధల పక్షాన, ముస్లింల పక్షాన మరియు అట్రాసిటీ కాపాడుకునే ఉద్యమం, ప్రమోషన్లలో రిజర్వేషన్లు వంటి అనేక ఉద్యమాలు నిర్వహించి ఫలితాలు సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ కు మందకృష్ణ మాదిగ ఉందని అన్నారు. మానవతాఉద్యమాల మహాజన నడిపిన ఉద్యమ నేతకుదేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అవార్డు రావడం గర్వ కారణమని. జాతికి సమాజానికి ఒక మహా నాయకుడిని మంద కృష్ణ మాదిగ తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పిర్యాదులు పరిశీలించిన ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్.

*సూర్యాపేట జూలై 07 ప్రభాతవార్త:*

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు ఎస్పి గారు మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.






## ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

*మిర్యాలగూడ. జులై 7 ప్రభాతవార్త:*



విద్యార్థినిలకు నాణ్యమైన, మెరుగైన పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన పౌష్టికా హారాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అందించాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన మండల విద్యాధికారి లావురి బాలు నాయక్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వంటగదిలో వంట చేసే విధానం, వంటకు ఉపయోగించే సరుకులు, పరిశుభ్రమైన కూరగాయల తో వంటగది పాఠశాల పరిసరాలను పరిశీలించి అందుకు అవసరమైన పలు సూచన లు చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ, పాఠశాలలో క్రీడా మైదానాన్ని, విద్యార్థినిలకు శుభ్రమైన శుద్ధి చేసిన నీటిని అందించాలని విద్యార్థి ని లపై వ్యక్తిగత శ్రద్ధ వహించి చదువు పట్ల ఆసక్తిని పెంచేలా చూడాలన్నారు. అనంతరం పాఠశాల ప్రత్యేక అధికారి పార్వతి, విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బఫర్ జోన్‌లో నిర్మాణాలను అడ్డుకోవాలని ఇరిగేషన్ ఈఈకి వినతి



*చౌటుప్పల్, జూలై 7 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో గల సర్వే నెం. 176లో బఫర్ జోన్‌లో నాలా స్థలాన్ని ఖబ్జా చేస్తూ అక్రమ నిర్మాణం చేపడుతున్నారని,వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ ఇరిగేషన్ ఈఈకి బిజెపి నాయకులు సోమవారం విన్నవించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గతంలో ఇదే స్థలంలో అక్రమ నిర్మాణాలను చేపడితే కలెక్టర్ స్పందించి కూల్చివేశారని, అదే స్థలంలో తిరిగి నేడు నిర్మాణాలకు ఎవ్వరు అనుమతులు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కడారి కల్పన, దూడల భిక్షం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కాసుల వెంకటేశం, ముత్యాల భూపాల్‌రెడ్డి, వనం ధనుంజయ్య, ఉష్కాగుల నాగరాజు, వంగాల రమాకాంత్, వరగంటి భాను ప్రకాష్, చెన్నగోని శివప్రసాద్ తదితరులున్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో సొంత ఖర్చుతో మట్టి,డస్ట్ పోసి శ్రమదానం

*రామన్నపేట, జూలై 7 ప్రభాతవార్త*

రామన్నపేటకొమ్మాయిగూడెం దారిలో విజయ హాస్పిటల్ నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు అండర్ డ్రైనేజీ నిర్మాణం చేసి అలాగే వదిలేయడంతో గుంతల మాయంగా మారిన రోడ్డును మరమ్మత్తులు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కందుల హనుమంతు,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సొంత నిధులతో మట్టి,డస్ట్ పోసి గుంతలు పూడ్చి స్వయంగా సిపిఎం కార్యకర్తలు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేకమంది నిత్యం ఈ దారిలో ప్రయాణం చేసే ప్రధానమైన రహదారి కావడంతో హాస్పటల్ నుండి వచ్చే మురికి నీరు విడుదలతో రోడ్డంతా బురదమయంగా మారి పాదచార్లకు,వాహనదారులకు ఇబ్బందిగా మారుతున్నా అనేకసార్లు విన్నవించిన ఆర్!! బి అధికారులు పెడచెవిన పెట్టడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. డ్రైనేజీ నిర్మాణం కోసం శిలాఫలకం వేసిన రెండు



నెలలు కావస్తున్న ఇప్పటికీ నిర్మాణం జరగలేదని వెంటనే డ్రైనేజీ నిర్మాణం చేసి నూతన రోడ్డు వేసి ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని, లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆర్!! బి కార్యాలయం ఎదుట ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు , బావండ్లపల్లి బాలరాజు,డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానకొండ రామచంద్రం,నాయకులు అప్పం సంతోష్,ఆముద ఆంజనేయులు, రసాల రమేష్, వేముల మల్లేశం, పల్లె సత్యం ,బాబుచారి,బోల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*బీబీనగర్, జూలై 7 ప్రభాతవార్త*

:మండల కేంద్రంలో సోమవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు మద్దూరీ నర్సింగరావు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీబీనగర్ మండల ఇంచార్జ్ ఇటుకలదేవేందర్ మాదిగ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సంధి గారి బసవయ్య, సోమరాపు చంద్రయ్య, గోస్కొండ సంజీవరావు, సోమవారం శంకర్, మన్నె రాజేందర్, పొట్ట అంజయ్య, మద్దూరి జంగయ్య, టం టం జహంగీర్,దేవరకొండ శ్రీనివాస్ మంచాల



నరహరి, పొట్ట వెంకటేశ్వర్లు, మొగిలిపాక సత్తయ్య, పొట్ట నవీన్ కుమార్, పెరుమండ్ల అమరేందర్ మాదిగ, పొట్ట వెంకటేష్ ,పొట్ట మహేష్ మాదిగ, గోసుకొండ మహేష్ మాదిగ, పొట్ట నరసింహ మాదిగ, ఒగ్గు నాగరాజ్ ,పొట్ట రాజు, పొట్ట భరత్ కుమార్, పొట్ట దివాకర్, పొట్ట నాని, దేవరకొండ రమేష్ మునిగల కృష్ణ, పొట్ట సుధాకర్, పొట్ట విజయ్ కుమార్, కరుణాకర్ ,మంద మహేష్, మంద బాలస్వామి, బుర్రి సుదర్శన్, పొట్ట మనోహర్, పొట్ట నరేష్, , తిక్క నరేష్, పొట్ట భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని వెటర్నరీ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

*భువనగిరి, జులై 7 ప్రభాతవార్త*

: సమయ పాలన పాటించకుండా విధులకు సకాలంలో హాజరుకాని ఆత్మకూరు(ఎం) మండలం పారుపల్లి,భువనగిరి మండలం రాయగిరి,భూధాన్ పోచంపల్లి జూనియర్ వెటర్నరీ ఆఫీసర్లపై శాఖా పరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా జిల్లా కలెక్టర్ హనుమంతరావును కోరారు. సోమవారం భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెటర్నరీ డాక్టర్లు సమయపాలన పాటించి గొర్లకాపరులకు అందుబాటులో ఉండాలని, మందల వద్దకు వెళ్లి గొర్రెలు,మేకలకు యేడాదికి మూడుసార్లు ఉచితంగా నట్టల మందులు తాపాలని, చిటుక రోగం, మూతివాపు, పారుడురోగం, దొబ్బరోగం, డెక్కవాపు, కీళ్ళవాతంతో పాటు సీజనల్గా వచ్చే అన్ని రకాల రోగాలకు ఉచితంగా మందులు ఇచ్చి ఏలాంటి ఫీజులు తీసుకోకుండా ఉచితంగా వైద్య సేవలు అందించాలని కోరారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా వృత్తిదారులు,గొల్ల కురుమలను సమీకరించి పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు,భువనగిరి మండల అధ్యక్ష,కార్యదర్శులు దేవునూరి బాలయ్య,పాక జహంగీర్,జిల్లా కమిటీ సభ్యులు రాయగిరి సొసైటీ అధ్యక్షులు మన్నెబోయిన రాజలింగం,ఉపాధ్యక్షులు మేడబోయిన యాదగిరి,మేకల శ్రీశైలం,స్వామి,నర్సింహ్మా,వెంకటేష్ పాల్గొన్నారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

*బీబీనగర్, జూలై 7 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని సంజీవయ్య కాలనీ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పట్టణ శాఖ అధ్యక్షులు గోసుకొండ మహేష్ గారి ఆధ్వర్యంలో పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడి 31 సంవత్సరాలు ఏర్పడిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, బస్తీ పెద్దలు పొట్ట అంజయ్య, గోస్కొండ సంజీవరావు, ఒగ్గు బాలయ్య, దేవరకొండ శ్రీనివాస్, పొట్ట నరసింహ్మా, పొట్ట వెంకటేశ్వర్లు, పొట్ట నవీన్ కుమార్, పొట్ట పక్కీర, పొట్ట బాలరాజ్, పొట్ట మహేష్, పొట్ట భాస్కర్, ఒగ్గు నాగరాజు, పొట్ట ఎల్లస్వామి, పొట్ట రాజు, పొట్ట యాదమ్మ, పొట్ట వెంకటేష్, మీసాల మధుసూదన్, పొట్ట బాల స్వామి, మంచాల లింగస్వామి, తిక్క నరేష్, పొట్ట బాలస్వామి, పొట్ట మనోహర్, పాశం గణేష్, పొట్ట అనిల్, పొట్ట సంజీవకుమార్, పొట్ట భరత్ కుమార్, పొట్ట నాని, పొట్ట ప్రేమ్ కుమార్,పొట్ట నరేష్, పొట్ట భాను ప్రకాష్, పొట్ట శివ తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ లకు శిక్షణ కార్యక్రమం

*బీబీనగర్, జులై 7 ప్రభాతవార్త:*




మండల పరిషత్ కార్యాలయంలో బూత్ లెవెల్ ఆఫీసర్లకు శనివారం శిక్షణ, ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో నిర్వర్తించాల్సిన బాధ్యతలపై శిక్షణ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఎల్వో లు సమర్థవంతంగా నిర్వర్తించవలసిన బాధ్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం. కృష్ణారెడ్డి, తహసిల్దార్ పి. శ్యాంసుందర్ రెడ్డి, డిఎల్ ఎంటి లు చిత్తరంజన్, నరేందర్ రెడ్డి, భిక్షం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణగిరి దేవాలయంలో దొంగతనం

*భువనగిరి రూరల్ జులై 7 ప్రభాతవార్త*



:గుర్తుతెలియని దుండగులు ఉండిని పగలగొట్టి దొంగతనం చేసిన సంఘటన మండల పరిధిలోని నమత్ పల్లి పూర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థాని కులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి మండలం లోని నమాత్ పల్లి గ్రామంలో గల పూర్ణగిరి స్వయంభు శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహ ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు హుండీ పగలగొట్టి అందులోని డబ్బులను ఎత్తుకెళ్లారు. ఆలయ సిబ్బంది సోమవారం గుడి తెరిచి చూడగా హుండీ పగలగొట్టి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న సిఐ చంద్రబాబు, రూరల్ ఎస్సై అనిల్ వివరాలను సేకరించి ఆలయ చైర్మన్ సురేందర్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రేబిస్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

*బీబీనగర్, జూలై 7 ప్రభాతవార్త:*



అంతర్జాతీయ జునోసిస్ సందర్భంగా మండల కేంద్రంలోని లిటిల్ బర్డ్స్ ప్రైవేట్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు కుక్క కాటుతో వచ్చే రేబిస్ వ్యాధి గురించి అశువైద్యాధికారి ఉష వివరించారు. కుక్క కాటుతో వచ్చే లక్షణాలు, జాగ్రత్తలు, వ్యాక్సిన్, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మల్లగారి శ్రీనివాస్, ప్రిన్సిపల్ కాశీ విశ్వనాథ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 50 వేల మందితో సిఎం సభ. ఎమ్మెల్యే మందుల సామేలు

*తిరుమలగిరి జులై 07 ప్రభాతవార్త*

ఈనెల 14 న జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభను 50 వేల మంది తో నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం సి ఎం సభ స్థలాన్ని అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. తుంగతుర్తి ప్రాంతం మీద సీఎం రేవంత్ రెడ్డికి ప్రేమ ఉందన్నారు. నియోజకవర్గంలో ఇంకా అమలు కానీ పనులను వెంటనే మంజూరు చేయించి పనులు పూర్తి చేస్తామని ఈ ప్రాంతంలోని తొండ గ్రామంలో 200 కోట్ల ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మంజూరు చేయించుకుని శంకుస్థాపన చేశామని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రతి ఒక్కటి ప్రజా పాలన ప్రభుత్వం అమలు జరుగుతుందని చెప్పారు. సీఎం సభను విజయవంతం చేయడానికి జిల్లామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యత తీసుకున్నారని చెప్పారు. తుంగతుర్తి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అందరు సహకరించలేని కోరారు. . ఆయన వెంట ఆర్డిఓ వేణు మాధవరావు, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, డి.పద్మావతి, తహసిల్దార్ హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, నాయకులు వై. నరేష్, పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, జుమ్మిలాల్, పేరాల వీరేష్, మూల అశోక్ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, కందుకూరి అంబేద్కర్, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

*భువనగిరి రూరల్ జూలై 7 ప్రభాతవార్త*



:జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు,ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి మాధవిలత సోమవారం భువనగిరి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు ఫోక్సో చట్టాలు, న్యాయ సేవ అధికార సంస్థ చట్టంలోని న్యాయ సహాయమునకు కావాల్సిన అర్హతలు, మాదకద్రవ్య నిషేధ చట్టము దాని వలన కలిగే దుష్ఫలితాలు, సైబర్ నేరాలు శిక్షలు, పర్యావరణ పరిరక్షణ చట్టం అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలి, కాలుష్యాన్ని నివారించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామానంద్, న్యాయ సహాయ న్యాయవాది ఎన్. రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి

**జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు**

*భువనగిరి ,జూలై 7 ప్రభాతవార్త*

ప్రజావాణి లో వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యమిస్తూ సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 48 అర్జీలను,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవెన్యూ శాఖ 34,జిల్లా పంచాయతీ శాఖ 5, జిల్లా వ్యవసాయ శాఖ 2, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 2, హౌసింగ్, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ , మున్సిపాలిటీ,జిల్లా సంక్షేమ శాఖ, ఇరిగేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున అర్జీలను స్వీకరించారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు, బడిబాట, వనమహోత్సవం, ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల పై జిల్లా అధికారులతో సమీక్షి ంచారు.



జిల్లాలో మొదటి విడతలో గ్రామ వాల్లో మంజూరి అయి నా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇంకా పునాది తీసుకోనని వారిని త్వరగా తీసుకునేలా మండలం తహసీల్దార్లు, యం పి డి ఓ లు,మండల ప్రత్యేక అధికారులు చొరవ చూపాలన్నారు. బేస్మెంట్ తీసుకున్న వారికి ప్రతి సోమవారం లక్ష రూపాయలు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల పై నమ్మకం పెరిగిందని చాలా మంది ప్రైవేట్ స్కూల్లో చదివిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ తీసుకుంటున్నారన్నారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు మొక్కల సిద్ధంగా ఉన్నాయన్నారు. మొక్కలు నాటిన తర్వాత, నాటిన మొక్కలు సంరక్షి ంచే బాధ్యత కూడా మొక్కను నాటిన వారిపై ఉందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు.మహిళలకు సోలార్ ప్లాంట్ , పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా అధికారులందరూ ఈ కార్యక్రమాల పై శ్రద్ధ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మై హోం మహా సిమెంట్ పరిశ్రమకు జాతీయస్థాయి ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డ్

*మేళ్లచెరువు జూలై 7 ప్రభాతవార్త*




మండలకేంద్రమైన మేళ్లచెరువులోగల మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ పరిశ్రమకు జాతీయ స్థాయి ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డ్ దక్కింది. సోమవారం ఇంటర్నేషనల్ సెంటర్లో ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో జరిగిన జాతీయస్థాయి అవార్డ్ల ప్ర దానోత్సవ సభలో కేంద్ర బొగ్గు మరియు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా జాతీయ స్థాయి ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డును పరిశ్రమ మేనేజిం గ్ డైరెక్టర్ జూపల్లి రంజిత్‌రావు,యూనిట్ హెడ్ నందనముడి శ్రీనివాసరావులు అందుకున్నారు. శాస్త్రీయ పద్ధతులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల ప్రకారం గనుల నిర్వహణ, భారీ స్థాయిలో మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, సంస్థ చేపట్టిన సుస్థిరమైన అభివృద్ధి, సిఎస్ఆర్ కార్యకలాపాలు శ్రద్ధగా నిర్వహించినందుకు జాతీయస్థాయి అవార్డు దక్కింది. ఈ సందర్భంగా పరిశ్రమలో ఉద్యోగులను, కార్మికులను అభినందించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైన్స్ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాసరావుతోపాటు అన్ని విభాగాల అధికారులు,ఉద్యోగులు,కార్మికులు అధిక సం ఖ్యలోపాల్గొన్నారు.

# అమ్మలాంటి మహిళలకు అండగా ఉంటా

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**

*చౌటుప్పల్, జూలై 7 ప్రభాతవార్త*



సమాజంలో తల్లి ప్రేమను మించింది లేదని, అమ్మలాంటి మహిళలకు అండగా ఉంటామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో మదర్ ఎడ్యుకేషన్, రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణలో శిక్షణ పొందిన మహిళలకు సోమవారం సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కమిట్‌మెంట్ గొప్పదన్నారు. కుటుంబం కోసం తమ జీవితాన్ని త్యాగం చేస్తారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే ఆ కుటుంబాలు అభివృద్ధిలోకి వస్తాయన్నారు. మహిళా ఫౌండేషన్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందని, ఉచితంగా కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలను ఆయన అభినందించారు. మున్సిపాలిటీలోని 67 శాతం మహిళలు ఈ కేంద్రంలో శిక్షణ పొందేలా కృషి చేసిన సంధ్యారెడ్డిని ఈ ప్రాంత మహిళలు మర్చిపోకూడదని, ఇలాంటి వారికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. మహిళలు ఉచితంతాలను కోరుకోవడం లేదని, వారి ఆర్థిక ప్రగతికి దోహదపడే వాటిని కోరుకుంటున్నారన్నారు. పదో తరగతిలో ప్రతిభ చాటిన వారిలో అత్యధికంగా బాలికలే ఉన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కటుంబ సమస్యలు వచ్చిన సమయంలో కుంగిపోకుండా తనను ఆశ్రయించాలని, తనవంతు సహాయం అందిస్తామన్నారు. మా తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ పేరా ఫౌండేషన్ ద్వారా రూ.15 కోట్లతో వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేశామని, కరోనా సమయంలో రూ.కోట్ల విలువచేసే నిత్యవసరు సరుకులను అందించామన్నారు. విద్యలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికి రూ.25 లక్షలతో నగదు బహుమతులను అందజేశామన్నారు. మహిళలను ప్రోత్సహించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. మహిళా ప్రావిణ్యంను పెంచేందుకు వలిగొండ రోడ్డులో ఎకరం స్థలాన్ని కేటాయించి రూ.5 కోట్లతో భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా మహిళలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, నియోజవకర్గ ఎన్నికల ఇంచార్జీ పబ్బు రాజుగౌడ్, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఉప్పు భద్రయ్య, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, ఎండి.బాబాషరీఫ్, మొగుదాల రమేష్‌గౌడ్ తదితరులున్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ని కలిసిన శంకర్ నాయక్

*..మోతె జూలై 7 ప్రభాత వార్త*



.తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీకి కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు రామచందర్ రావు ను హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో మోతె మండల బీజేపీ అధ్యక్షుడు భూక్య శంకర్ నాయక్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రామచందర్ రావు నాయకత్వంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బలమైన పార్టీగా మారుతుందన్నారు, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు పెరుగు మధు యాదవ్, మైనంపాటి శ్రీనివాసరెడ్డి, జిల్లా నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ ఫిర్యాదు

*భువనగిరి, జూలై 7 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం లోని కొండమడుగు గ్రామపంచాయతీ నిధులను నిబంధనలకు విరుద్ధంగా నిధుల దుర్వినియోగంపై దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొండమడుగు గ్రామానికి చెందిన పలువురు సోమవారం కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.2022 నుండి 20 25 వరకు పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం చట్ట నిబంధనలకు విరుద్ధంగా చేసిన అభ్యంతర ఖర్చులు 93 లక్షల 40 వేల 377 నిధులు ఖర్చు చేశారని దినపత్రికలలో రావడం తో యువ గ్రామస్తులు నివ్వరపోయామని ఫిర్యాదు లో తెలిపారు. కొండమడుగు గ్రామ పంచాయతీని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా పనిచేసే విచారణకు ఆదేశించిన విషయాన్ని గోప్యంగా ఉంచి నెలలు గడుస్తున్న బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామస్తులం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ నిధుల అవినీతిపై సమగ్ర విచారణ చేసి నిజాలను బయటకు తీసి, నిధుల దుర్వినియోగం నిజమైతే గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి గ్రామపంచాయతీ కార్యదర్శులపై తొలగించి చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, నిధులను రికవరి చేయాలని ఫిర్యాదు లో కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివగల్లా ఇస్తారి, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ కడెం సాయిలు నాయకులు కనక బోయిన గోపాల్, భుషపాక మల్లేష్, చెరుకు భాస్కర్ గౌడ్, కనక బోయిన రాజమల్లేష్, కడెం పాండురంగం, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగళ్ల బాబురావు, దేశం శ్రీకాంత్ గౌడ్, వాకిటి సత్యనారాయణ రెడ్డి, కుతాడి యాదగిరి, కనక బోయిన శ్రీరాములు, ఆడెపు ఆంజనేయులు, కురుమిళ్ళ భాస్కర్, కడెం సాయి ప్రసాద్, భాను, మోటే మహేష్, నవీన్ కుమార్, శ్రీశైలం, మహేష్, సాయి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# మోడీ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తుంది

## .. మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 7 ప్రభాతవార్త

కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్మికవర్గానికి ఉన్న చట్టాలను కాలరాస్తూ వారి జీవితాలను అంధకారంలోకి నెట్టివేస్తుంద ని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలో సిపిఎం అనుబంధ కార్మిక సంఘాల నాయకులతో కలిసి ఈనెల 9న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం సిపి ఎం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలలో కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా ఉండేలా 4 లేబర్ కోడ్ చట్టాలను తెచ్చి 8 గంటల పని విధానం రద్దు చేసి 12 గంటల పని విధానం అమలులోకి తె వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సైతం 10గం.ల పని విధానం అమలు చేయడం దారుణం అన్నారు. మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అమలు చేయాలని ప్రయత్నించి రైతాంగ ఉద్యమాలతో వెనక్కుతగ్గి తిరిగి దొడ్డిదారిన కార్మిక, కర్షక, వ్యతిరేక విధానాలను, నిర్ణయా లను అమలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో కోట్లాది మంది సామాన్యుల, మధ్యతరగతి వర్గాల ద్వారా సంపద పొంది ప్రభుత్వ ఆస్తులను,విధానా లను కార్పోరేట్ శక్తులకు అందించే విధంగా పని చేస్తున్నారని విమర్శించారు. దేశంలో అన్ని కార్మిక, ప్రజా సంఘాలు జూలై 9న జరిగే సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం,వట్టెపు సైదులు,పోసనబోయిన హుస్సేన్, శీలం శ్రీను,ఎలక సోమయ్యగౌడ్, పాశం వెంకట నారాయణ,రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, తురక వీరయ్య,పిట్టల నాగేశ్వరరావు, వీరస్వామి,పాశం వీరబాబు, ముసిని శంభయ్య,పంగా వెంకటి, కిశోర్‌కుమార్, ఉప్పతల గోవిందు,చింతకాయల శ్రీను,పంగా కృష్ణ,మామిడి వీరబాబు,నర్సింహారావు,కాలంగి నాగేశ్వర రావు,రాజు,వెంకన్న,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 7 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్స వం పురస్కరించుకొని పట్టణంలో ఎమ్మార్పీఎస్ జెండాను నాయకులు ఎగురవేశారు. ఈసందర్భంగా టి ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి మాదిగ మాట్లాడుతూ టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్నమాదిగ నాయకత్వంలో వర్గీకరణ కోసం ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసినట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన అమర మాదిగ సోదరుల త్యాగం మరువలేనిదని వారి ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా స్పందించిషమీమ్ అక్తర్ కమీషన్‌ను ఏర్పాటు చేసి వర్గీకరణ బిల్లు ఆమోదించారని కొనియాడారు. ఈ సందర్భంగా మాదిగ కుల వృత్తి అయిన చెప్పులు కుట్టే మాదిగ సోదరులకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ పెద్దపంగు కాటమయ్య,నాయకులు మిద్దె వెంకటేశ్వర్లు,కస్తాల సైదులు మాదిగ,రవీంద్ర మాదిగ,ఎడవెల్లి వీరబాబు మాదిగ,పాముల నారాయణ మాదిగ,చింతిర్యాల వీరస్వామి మాదిగ,నాగేంద్రబాబు మాదిగ తదితరులుపాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 7 ప్రభాతవార్త

కెసిఆర్ ఫౌండేషన్, దిల్ యువసేన ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ 60వ పుట్టినరోజు వేడుకలు హుజూర్‌నగర్‌పట్టణంలో ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిప్సి అనాధాశ్రమం నందు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పూలమాలలువేసి అనంతరం అనాధ పిల్లలకు బి ర్యాని ప్యాకెట్లు, ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు కస్తాల దిల్,మున్సిపాల్టీ శాని టరీ ఇన్‌స్పెక్టర్ మెరిగ అశోక్, మీసాల వీరబాబు,పల్లె క్రాంతి,గోపాల్‌దాసు కిరణ్,చింత్రిరాల సాయి,నవీన్,పాముల పండు,జాషువా,చంటి,పవన్ పాల్గొ న్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం త్వరత గతిగా పూర్తిచేయాలి



మోటకొండూర్ జూలై 7 ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అలసత్వం వహించొద్దని, త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఆయన సోమవారం మండల పరిధిలోని కదిరేనిగూడెం గ్రామంలో సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం ఇండ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో యం పి డి ఓ ఇందిర, తహసీల్దార్ నాగదివ్య,హౌసింగ్ పి డి,ఎ ఇ,పంచాయతి కార్యదర్శి శ్రీకాంత్,, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ ,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రామిశెట్టి శ్రీనివాస్

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 7 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన రామిశెట్టి శ్రీనివాస్ అర్థశాస్త్రంలో డాక్టరేట్ పట్టాను కాకతీయ విశ్వవిద్యాలయం 23వ స్నాతకోత్స వంలో భాగంగా రాష్ట్ర గవర్నర్, ఛాన్స్‌లర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా పొందారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఫణిగిరి గట్టు కాలనీలో ఉండే రామిశెట్టి శ్రీనివాస్ ప్రస్తు తం కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నాడు. రామిశెట్టి శ్రీనివాస్‌కు డాక్టరేట్ పొందిన సందర్భంగా ఆయన చిన్ననాటి మిత్రులు సులువ శ్రీను,రమేష్‌రెడ్డి,అంజయ్య,కృష్ణ,రవిలతోపాటు కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

# చారిత్రక కార్మిక సమ్మె జయప్రదం చేయాలి




హుజూర్‌నగర్‌టౌన్ జూలై 7 ప్రభాతవార్త

జూలై 9న అన్ని కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న చారిత్రక దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అన్నారు. సోమవారం తెల్లవారుజామున మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ కాంట్రాక్ట్ పద్దతిలో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని కోరారు. 4 లేబర్ కోడ్ చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి నాయకులు గుండెబోయిన వెంకన్న,మెరిగ దుర్గారావు,కస్తాల సైదులు,రాంబాయి,చంద్రకళ,రాంబాబు,శ్రీను,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేసి సత్తా చాటాలి



యాదగిరిగుట్ట, జూలై 7 ప్రభాతవార్త

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలలో బిజెపి పోటీ చేసి సత్తా చాటాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ కోరారు. సోమవారం మండల రైతు సమస్యలు స్థానిక ఎన్నికల విషయం పై కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు గుంటిపల్లి మహేశ్వరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామ పంచాయితీ మన పార్టీ నుండి పోటీ చేసి సత్తా చాటాలని, కేంద్ర ప్రభుత్వం నుండి ప్రతి గ్రామ పంచాయితీ కి వచ్చిన నిధులు, మోదీ సంక్షేమ పథకాలు అన్ని ప్రజలకి చెప్పాలని దిశ నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆజ్మీర్ కిషన్ నాయక్, కాదురి అచ్చయ్య, గుంటిపల్లి.సత్యనారాయణ, గందమల్ల మహేష్ గౌడ్, దేవరకొండ నారాయణ, గోపగాని ప్రసాద్, ఏలూరి సత్యనారాయణ, కొత్తపల్లి రమేష్, సుంచు శ్రవణ్, పసులమహేష్, శ్యామ్ రాజులు పాల్గొన్నారు

# రైతులకు సబ్సిడి విత్తనాలు పంపిణీ



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 7 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రాథమిక సహకార వ్యవసాయ పరపతి సంఘంలో రైతులకు సబ్సిడి ద్వారా కందులు, మినుములు ఇతర విత్తనాలను పిఏసిఎస్ ఛైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్, ఏడిఏ రవినాయక్‌లు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో యూరియా విత్తనాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ముందస్తుగా దరఖాస్తు చేసుకుంటే విత్తనాలు, ఎరువులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 20 మంది రైతులకు విత్తనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎవో ప్రియ తమ్‌కుమార్,ఏఈవో రమ్య,పర్వీన్,రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోకు సిపిఐ గ్రామశాఖ వినతి



మర్రిగూడ,7జూలై,ప్రభాతవార్త: ఖుదాభక్ష్‌పల్లి గ్రామంలో ఒకే డీలర్ 2 రేషన్ షాపులు నడిపిస్తున్నారని,తక్కువ సమయం ఉన్నందున ప్రజలు రేషన్ సరుకులు తీసుకోవడానిఇక ఇబ్బందులు పడుతున్నారని,రెండు షాపులు నడిపించి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని సోమవారం మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులుకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిళ్ల మహేందర్,ఖుదాభక్ష్‌పల్లి సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి మేతరి యాదయ్య పాల్గొన్నారు.

## పిడిఎస్‌యూ జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

తల్లాడ, జులై 07, ప్రభాతవార్త నేడు జరిగే పిడిఎస్‌యూ జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి గాజుల శశికిరణ్ పిలుపునిచ్చారు. తల్లాడ మండల కమిటి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెస్తే నేడు విద్యా వ్యవస్థ కోలుకోలేని విధంగా తయారైందన్నారు. కౌన్సిల్‌కు విద్యావంతులు, సామాజిక వాదులు, విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ మండల నాయకులు అన్వేష్, నాగేష్, ప్రకాష్, తిరుపతిరావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మందా కృష్ణ మాదగ జన్మదిన వేడుకలు



తల్లాడ, జులై 07, ప్రభాతవార్త పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు సోమవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాడ జర్నలీస్ట్ షేక్ మెహరాజ్ (రోబో)తో పాటు పలువురు జర్నలీస్టలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలీస్టులు గొడ్ల బాబురావు, గొడ్ల శ్రీనివాస్, నారపోగు ప్రసాద్, మేడి ఇశ్రాయేలు, గొడ్ల నరసింహారావు, గొల్లమందల ప్రేమ్, అద్దంకి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మొహర్రం వేడుకలు

### మొహర్రం వేడుకలకు పటిష్ట బందోబస్తు నిర్వహించిన పోలీసులు

కొండమల్లేపల్లి,7జూలై,ప్రభాతవార్త: మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో కులమతాలకు అతీతందా మొహర్రం వేడుకలను ప్రజలు అత్యంత భక్తి శ్రద్దలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరుపుకున్నారని సిఐ నవీన్‌కుమార్,ఎస్ఐ అజ్మీర రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ వేడుకలలో భాగంగా గత 10 రోజులనుండి కులమతాలకు అతీతంగా మహిళలు, యువకులు,ప్రజలు డప్పు చప్పుళ్ల వాయిద్యాలతో సంబరాలను ఘనంగా జరుపుకున్నారని,ఈ వేడుకల్లో భాగంగా వివిద కార్యక్రమాలు అత్యంత సంబరంగా జరిగాయని సోమవారం సాయంత్రంతో వేడుకలు ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు.గ్రామంలో వివిదరకాల సమస్యలు



ఉన్నప్పటికీ మొహర్రం నిర్వాహకులతోపాటు గ్రామ ప్రజలందరూ పోలీసులకు సహకరించారని అన్నారు. సిబ్బందితో గ్రామంలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తూ విధులు నిర్వహించామని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా కఠినచర్యలు ఉంటాయని హెచ్చరికలు జారీ చేశామని,మొహర్రం నిర్వాహకులతోపాటు ప్రజలు పూర్తిగా పోలీసులకు సహకరించారని సంతోషం వ్యక్తం చేశారు.శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఉంటే వ్యవస్థలన్ని బాగుంటాయని,విధి నిర్వహణలో పోలీసులు రాత్రింబవళ్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పర్యవేక్షించారని తెలిపారు.మొహర్రం వేడుకలు విజయవంతం కావడంలో సహకరించిన పోలీస్ సిబ్బందికి,నిర్వాహకులకు,గ్రామ ప్రజలకు సిఐ.ఎస్ఐలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు

మర్రిగూడ,7జూలై,ప్రభాతవార్త: కష్టజీవుల రాజ్య స్థాపనకోసం,నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు సాగిస్తున్నది సిపిఐ అని సిపిఐ జిల్లా కార్యదర్శి ,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు.మర్రిగూడ మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.పాలక పార్టీలు ప్రజలను సంక్షేమపథకాల ఎరతో భ్రమలో ముంచుతున్నారని, వారి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.డిండి ఎత్తిపోతల,శివన్నగూడెం రిజర్వాయర్ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా



ఉందని ఆంధోళన వ్యక్తం చేశారు.డిండి ఎత్తిపోతల పథకాలకు అధిక నిధులు కేటాయించి త్వరితగతిన పనులు పూర్తి చేసి,తాగునీరు అందించాలని కోరారు.చౌటుప్పల్‌లో ఫార్మాకంపెనీల అనుమతిరద్దుకోసం పెద్దఎత్తున ప్రజా ఆంధోళనకు సన్నద్ధమైనట్లు తెలిపారు.ఈ నెల 15న దేవరకొండ పట్టణంలో జరిగే జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని కోరారు.అనంతరం శివన్నగూడ,రామ్‌రెడ్డిపల్లి గ్రామాలకు చెందిన పలువురు ఎమ్మెల్సే సమక్షంలో సిపిఐపార్టీలో చేరగా,వారికి ఆయన పార్టీకండువా కప్పి చేర్చుకున్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు భిక్షంరెడ్డి,మండల కన్వీనర్ బుర్ర శేఖర్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్,మండల కార్యవర్గ సభ్యులు,కౌన్సిల్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నెపల్లి పంప్ హౌజ్ నీటిని ఎత్తిపోసి పంట పొలాలకు సాగునీరు అందించాలి

### మాజీ ఎమ్మెల్యే, కోరుకంటి

గోదావరిఖని, ప్రభాతవార్త. కన్నెపల్లి పంప్ హౌజ్ నుండి నీళ్లను ఎత్తిపోసి పంటపోలాలకు సాగునీరు అందించాలని, లేదంటే నీళ్ల కోసం మరో ఉద్యమం చేస్తామని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ హెచ్చరించారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ పాలనలో పంట పొలాలకు సాగునీరు అందక రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని, రేవంత్ సర్కార్ రైతులను అరిగోస పెడుతూ వారి కళ్లలో కన్నీరు నింపుతున్నారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హాయంలో ఎంత గొప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించారని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రెండు ఫిలర్లు కుంగాయని సాకు చూపి ఇప్పటికీ వరకు ఎలాంటి మరమత్తులు చేయడం



లేదన్నారు. కేవలం కేసీఆర్‌ను బాదునాం చేయాడానికే బిఆర్ఎస్ పార్టీపై బురదచల్లడానికి రైతులకు సాగునీరు అందించక ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. కన్నెపల్లి పంప్ హౌజ్ నుండి పంపింగ్ మెదలుపెట్టి సుందిళ్ల, అన్నారం బ్యారేజీలో నీటిని నిల్వ చేయాలని, లేదంటే మరో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు చేస్తున్నారని, ఈ నెల 9న కార్మిక సంఘాల జెఎసి తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపు అయులయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, బొడ్డు రవీందర్ నారాయణదాసు మారుతి, నీరటి శ్రీనివాస్, పిల్లి రమేష్, మెతుకు దేవరాజ్, నూతి తిరుపతి, సట్టు శ్రీనివాస్, దొమ్మేటి వాసు, ఇరుగురాళ్ల శ్రావన్, జిట్టవేన ప్రశాంత్, బుర్ర వెంకటేష్, కోడి రామకృష్ణ, ఆవునూరి వెంకటేష్, చింటూ, యాసర్ల తిమోతి, రామరాజు, కిరన్ జీ, నిమ్మరాజుల రాజు, బచ్చాల రాములు, కర్రీ ఓదెలు, రాయమల్లు పాల్గొన్నారు.

# 8గంటల పని దినాన్ని 10గంటలకు పెంచడం దుర్మార్గం

### జీవో నెంబర్ 282ను రద్దు చేయాలి
### పెద్దపల్లి కలెక్టర్‌కు జిల్లా కార్మిక సంఘాల జెఏసీ నాయకులు వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త. జీవో నెంబర్ 282తో రాష్ట్ర ప్రభుత్వం 8గంటల పని దినాన్ని 10గంటలకు పెంచడం దుర్మార్గమని పెద్దపల్లి జిల్లా కార్మిక సంఘాల జెఏసి నాయకులు మండిపడ్డారు. జీవో నెంబర్ 282ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో కలెక్టర్ కోయ శ్రీ హర్షకు సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ జీవో పెట్టుబడిదారులు, కార్పొరేట్ల సంస్థల ప్రయోజనాలు, లాభాల కోసమే ఉద్దేశించబడిరదని, ఈ జీవో అమలయితే కార్మికులు తీవ్ర శ్రమదోపిడికి గురవుతారని అన్నారు. ఈ జీవోలో కార్మికుల రోజువారి పని గంటలను 8 నుంచి 10గంటలకు పెంచిందని, వారంలో 48 గంటల పని దినం మించరాదని పేర్కొన్నదని, అదే సందర్భంలో ఓవర్ టైం ప్రతి మూడు నెలలకు 144 గంటలు మించకుండా ఉండాలని తెలిపిందని, ఈ జీవో వల్ల సులభతర వ్యాపారంకు దోహదపడుతున్నది ప్రభుత్వం చెబుతున్నదని, కానీ ఇది పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు వారి లాభాలను పెంచడానికి దోహదపడుతున్నది తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చదని అన్నారు. వెంటనే ప్రభుత్వం ఈ జీవో వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూమల్ల చందర్, నరేష్, సీపల్లి రవీందర్, ఐ.రాజేశం, ప్రసాద్, చింతల శేఖర్ తదితరులున్నారు.